RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 277 పేజీలు - 08 మంగళవారం 01 సెప్టెంబర్ 2026

## తొలి పలుకు

అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది. ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ....


- పి.సైదులు ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక

# అప్పును నెత్తిన పెట్టిన కెసిఆర్

- పదేళ్లలో అప్పులే తప్ప అభివృద్ధి ఏదీ..?
- 8.11 లక్షల కోట్లకు 90వేల కోట్లు వడ్డీల చెల్లింపు
- మూసారాం బాగ్ బ్రిడ్జిని కూడా నిర్మించలేదు
- తాము అధికారంలోకి వచ్చాక అభివృద్ధి పరుగులు
- అంబర్‌పేటలో పదెకరాల్లో ఇందిరమ్మ ఇళ్లు
- అంబర్‌పేట సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి









**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 31:** తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ పాలనపై సీఎం రేవంత్ రెడ్డి మరోసారి తీవ్ర విమర్శలు చేశారు. గతంలో 16 మంది ముఖ్యమంత్రులు కలిసి 60 ఏళ్లకు పైగా పాలించినా రాష్ట్ర అప్పులు రూ.70 వేల కోట్లుగా ఉండేవని, కేసీఆర్ మాత్రం తొమ్మిదేళ్ల పాలనలో అప్పులను భారీగా పెంచారని ఆరోపించారు. రూ.70 వేల కోట్ల అప్పును రూ.8.11 లక్షల కోట్లకు తీసుకెళ్లారని విమర్శించారు. ప్రస్తుతం ఆ అప్పులకు సంబంధించిన అసలు, వడ్డీ చెల్లింపుల కోసం ప్రతి నెలా భారీ మొత్తాన్ని కేటాయించాల్సి వస్తోందని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో చేసిన అప్పుల కారణంగా ఏడాదికి సుమారు రూ.90 వేల కోట్లు చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడిందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రం ఇలాంటి ఆర్థిక పరిస్థితుల్లో ఉన్న సమయంలోనే డిసెంబర్ 7న ప్రభుత్వం తమ చేతుల్లోకి వచ్చిందని తెలిపారు. గత ప్రభుత్వం తమపై భారీగా ఆర్థిక భారాన్ని మోపి వెళ్లిందని విమర్శించారు. రాష్ట్రాన్ని మూడు విభాగాలుగా విభజించి అభివృద్ధి చేస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రణాళికబద్ధంగా రాష్ట్రంలో మిగతా2లో...



# కిర్గిస్థాన్‌లో ఇరాన్ అధ్యక్షుడితో మోడీ భేటీ

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఆగస్టు 31:** ప్రధాని మోదీ సోమవారం ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్‌తో భేటీ అయ్యారు. కిర్గిస్తాన్‌లో జరుగుతున్న షాంఘై కో-ఆపరేషన్ ఆర్గనైజేషన్ సమావేశంలో ఆ ఇద్దరు కలుసుకున్నారు. కిర్గిస్తాన్ రాజధాని బిష్కేక్‌లో ఆ మీటింగ్ జరిగింది. ఫిబ్రవరిలో ప్రారంభమైన ఇరాన్ వార్ తర్వాత తొలిసారి ఈ ఇద్దరు నేతలు కలుసుకున్నారు. ఇరాన్‌కు వ్యతిరేకంగా అమెరికా, ఇజ్రాయెల్ దళాలు అటాక్ చేసిన విషయం తెలిసిందే. ఇదే సమావేశాల్లో ఆర్మేనియా ప్రధాని నికోల్ మిగతా2లో...

# కృష్ణా జలాలు తోచుకుపోతుంటే చోద్యం

- ప్రభుత్వం తీరుపై మండిపడ్డ హరీష్ రావు




# కేసీఆర్ తన పదవికి రాజీనామా చేయాలి

వేయి రోజుల్లో కెసిఆర్‌కు కోటి 24 లక్షల 40 వేల జీతభత్యాలు

ఆందోళనలకు పిలుపునిచ్చిన రేవంత్ రెడ్డి





# ప్రతిష్టాత్మకంగా ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్

- గ్లోబల్ సమ్మిట్‌కు పకడ్బందీగా ఏర్పాట్లు
- ప్రజాభవన్‌లో ప్రత్యేక వార్‌రూమ్ ప్రారంభించండి
- సీనియర్ అధికారులతో వివిధ కమిటీల ఏర్పాటు
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశాలు



**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 31:** ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ 2026ను ప్రతిష్టాత్మకంగా, విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశించారు. సమ్మిట్ ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా ముందస్తు ప్రణాళికతో ప్రతి అంశాన్ని పర్యవేక్షించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. సోమవారం ప్రజాభవన్‌లో వచ్చే డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో ప్రజా ప్రభుత్వం నిర్వహించే ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ -2026 ఏర్పాట్లపై ఉన్నతాధికారులతో డిప్యూటీ సీఎం సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశానికి సబ్‌కమిటీ సభ్యులు, ఐటీ?పరిశ్రమల శాఖ మిగతా2లో...



# బాణాసంచా కర్మాగారంలో భారీ పేలుడు

- పేలుడు ధాటికి 11 మంది దుర్మరణం
- యూపి సిఎం యోగి ఆదిత్యనాథ్ తీవ్ర దిగ్భ్రాంతి

**తొలి అక్షరం/లక్నో,ఆగస్టు 31:** ఉత్తర్‌ప్రదేశ్‌లోని కౌశాం బి జిల్లాలో సోమవారం మధ్యాహ్నం ఘోర మిగతా2లో...

# ధరణి కన్నా దరిద్రంగా భూభారతి

● 22ఎతో ప్రజలను కాల్చుకు తింటున్నారు ● ఇబ్బంది పడుతున్న దాదాపు 50 లక్షల మంది ● సిద్దిపేట ఆర్డీవో కార్యాలయం వద్ద బిజెపి ధర్నా



**తొలి అక్షరం/సిద్ధిపేట,ఆగస్టు 31 :** భూమి వివరాల కోసం బీఆర్ఎస్ హయాంలో తీసుకొచ్చిన ధరణి కంటే.. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన భూ భారతి ఇంకా దరిద్రంగా ఉందని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు మండిపడ్డారు. 22 ఏ తో దాదాపు 50 లక్షల మంది ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 22 ఏ జీవో రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం మిగతా2లో...




# తండ్రి, బిడ్డను విడదీసిన ప్రశాంత్‌రెడ్డి

- శకుని పాత్ర పోషించిన వేముల ప్రశాంతరెడ్డి
- జీవితంలోల ఎవరిని క్షమించినా ప్రశాంత్‌ను క్షమించను
- నిప్పులా తిరిగి వచ్చానని భావోద్వేగానికి గురి
- నిజామాబాద్ పాంచజన్య సభలో కవిత విమర్శలు

# భూభారతితో దశాబ్దాల భూసమస్యలకు చెక్

● సర్వే చేసి రైతులకు భూ ఆధార్‌తో పాస్‌బుక్కులు

● విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు: మంత్రి పొంగులేటి



# అప్పును నెత్తిన పెట్టిన కెసిఆర్

(మొదటి పేజీ తరువాయి)

మౌలిక వసతులు అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. మూసీ నదిపై మూసారాంబాగ్‌లో నిర్మించిన కొత్త వంతెనను ముఖ్యమంత్రి ప్రారంభించిన అనంతరం జరిగిన సభలో సిఎం మాట్లాడారు. అంబర్‌పేటలో ఏ కార్యాలయాలూ లేవు. పనుల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోంది. కొంచెం వర్షం వస్తే మూసారాంబాగ్ బ్రిడ్జి మునిగేది. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్‌ఎస్ ఎందుకు బ్రిడ్జి కట్టలేకపోయిందన్నారు. కానీ తాము రెండేళ్లలోనే వంతెనను పూర్తి చేశాం. ఊరి బయట పది కిలోమీటర్ల అవతల డబుల్ బెడ్ రూంలు కడితే ఇక్కడ ఉన్న వాళ్లకు అవి ఎలా ఉపయోగపడతాయి? అంబర్‌పేటలో 10 ఎకరాల్లో ఇందిరమ్మ ఇళ్లు కట్టించాలని నిర్ణయం తీసుకున్నాం. ఈ ప్రాంతంలో ప్రభుత్వ కార్యాలయాలు కట్టాలని కంకణం కట్టుకున్నాం. బతుకమ్మ కుంటను కబ్జా చేయడానికి ప్రయత్నం చేసింది ఎవరో తెలియదా? ఈరోజు బతుకమ్మ కుంట పేదలకు అంకితం అయింది. విమానం నుంచి పూలు చల్లిన ఎడ్ల సుధాకర్.. మళ్లీ బతుకమ్మ కుంటను ఆక్రమించాలని చూస్తున్నారు. ఆయన వెనుక ఉన్నదెవరో ఆలోచించాలన్నారు. హైడ్రాపై, నాపై ప్రతిపక్షాలు ఆరోపణలు చేస్తున్నాయి. కబ్జాలు ఎవరు చేస్తున్నారో ప్రజలు ఆలోచించాలి. 2023 డిసెంబర్ 7న మీ ఆశీర్వాదం వల్ల ఇందిరమ్మ రాజ్యం, ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాయి. ప్రజా ప్రభుత్వం వచ్చి 1000 రోజులు పూర్తయింది. రేవంత్ రెడ్డిపై బురద చల్లడానికి కొన్ని అల్లరి మూకలు బయల్దేరాయి. చెరువుల్లో ఆక్రమణలు తొలగిస్తున్నామే తప్ప వాటిలో విల్లాలు, ఫామ్‌హౌస్‌లు మేం కట్టలేదని ఎద్దేవా చేశారు. మేం అధికారంలోకి వచ్చే నాటికి ఆర్థిక పరిస్థితి దివాలా తీసింది. ఏడో తేదీ వచ్చినా జీతాలు ఇవ్వలేని పరిస్థితి. రూ.70 వేల కోట్ల అప్పును.. 9 ఏళ్లలో రూ.8.11 లక్షల కోట్లకు చేర్చారు.

16 మంది సీఎంలు చేసిన అప్పు రూ.70 వేల కోట్లు. కేసీఆర్ ఒక్కరే రూ.8 లక్షల కోట్ల అప్పు చేశారు. ప్రభుత్వ ఉద్యోగులు మధ్య మధ్యలో నన్ను బెదిరిస్తున్నారు. మేం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఒక్కసారైనా ఒకటో తేదీనా జీతాలు ఇవ్వకుండా ఉన్నామా? ఆనాడు పరిపాలన ఎలా ఉందో.. నేడు ఏవిధంగా ఉందో ప్రభుత్వ ఉద్యోగులు ఆలోచించాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులపై కూడా రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. రిటైర్మెంట్ బకాయిల రూపంలో రూ.6 వేల కోట్లను వంద రోజుల్లో చెల్లించామని తెలిపారు.కేసీఆర్ హయాంలో నిలిచిపోయిన పీఆర్సీని తమ ప్రభుత్వం అమలు చేసిందన్నారు.ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులకు కార్పొరేట్ వైద్యం అందించే ఆరోగ్య భద్రత కార్డులను పునరుద్ధ రించామని చెప్పారు. ఆర్టీసీ కార్మికుల సంక్షేమం విషయంలోనూ తమ ప్రభుత్వం చర్యలు తీసుకుందని రేవంత్ తెలిపారు. 32 నెలల్లో ఆర్టీసీకి రూ.11 వేల కోట్లు చెల్లించామని చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నప్పటికీ ఆర్టీసీకి ఆర్థిక నష్టం రాకుండా ప్రభుత్వం డబ్బులు చెల్లిస్తోందని వివరించారు. గతంలో ఆర్టీసీ కార్మికులు చనిపోయినా పట్టించుకోలేదని కేసీఆర్‌పై విమర్శలు చేశారు. 2024 జనవరి 1 నుంచి ఇప్పటివరకు ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి నెలా ఒకటో తేదీన జీతాలు చెల్లిస్తున్నామని సీఎం అన్నారు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు గతంలో ఆరు నెలల పాటు జీతాలు ఆలస్యమయ్యేవని, ఇప్పుడు ఐదో తేదీకే జీతాలు అందుతున్నాయని పేర్కొన్నారు. రిటైర్మెంట్ వయసు పెంపు, రూ.8 వేల కోట్ల బకాయిల భారాన్ని కూడా గత ప్రభుత్వం తమపై వదిలి వెళ్లిందని రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఉద్యోగులు గత పరిస్థితులు, ప్రస్తుత పరిస్థితులను పోల్చి చూడాలని సూచించారు.

# ధరణి కన్నా దరిద్రంగా భూభారతి

(మొదటి పేజీ తరువాయి)

సిద్ధిపేట ఆర్డీఓ కార్యాలయం ఎదుట బీజేపీ మహాధర్నా నిర్వహించింది. ఈ ధర్నాలో మెదక్ ఎంపీ రఘునందన్ రావుతో కలిసి రామచంద్రరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ బీజేపీ చీఫ్ మాట్లాడుతూ.. ప్రభుత్వం అర్థం లేని విధానాల వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. తప్పు జరిగిందని ముఖ్యమంత్రి, రెవెన్యూ మంత్రి ఒప్పుకున్నారని గుర్తు చేశారు. తప్పును మాత్రం సరిదిద్దుకోవడం లేదంటూ కాంగ్రెస్ ప్రభుత్వంలోని పెద్దలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నాడు బీఆర్ ఎస్ అయినా.. నేడు కాంగ్రెస్ అయినా టైటిల్ మారింది తప్ప, దోపిడి విధానాలు మారలేదని వ్యంగ్యంగా అన్నారు. 03 సర్వే నెంబర్‌లో కేవలం రెండు ప్లాట్లు సమస్యల్లో ఉంటే వేలాది ఎ÷-లాట్లను నిషేధిత జాబితాలో చేర్చారని వివరించారు. అదే సర్వే నెంబర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇల్లు కూడా ఉందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఇల్లు మాత్రం 22 ఏ నుంచి బయటకు ఎలా వచ్చిందంటూ ఆయన సందేహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం 30 శాతం కమిషన్‌తో నడుస్తున్నదని ఎద్దేవా చేశారు. పేదల భూములు గుంజుకుని ప్రభుత్వం అమ్ముకుంటున్నదని విమర్శించారు. మ భూములు కాపాడడంటూ పేద రైతులు కన్నీరు పెట్టుకుంటున్నారని చెప్పారు. 22 ఏ నిషేధిత జాబితాపై శ్వేత పత్రం విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 22 ఏపై స్వతంత్ర సంస్థతో విచారణ జరపాలని ప్రభుత్వానికి సవాల్ విసిరారు. రైతుల కోసం బీజేపీ పోరాడుతుందని స్పష్టం చేశారు. వారి కోసం జైలుకైనా వెళ్తామని పేర్కొన్నారు. అసెంబ్లీ ప్రారంభమయ్యే లోపు ప్రభుత్వం 22ఏ రద్దుపై నిర్ణయం తీసుకోవాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి బీజేపీ చీఫ్ రామచందర్ రావు సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతులకు, పేదలకు న్యాయం అన్నారని ఆ పార్టీ నేతలపై బీజేపీ ఎంపీ రఘునందన్ రావు మండిపడ్డారు. కానీ ఇప్పుడు పేదలు, రైతుల పరిస్థితి పెనంపై నుంచి పొయ్యిలో పడినట్లు అయిందని ఆవేదన వ్యక్తం చేశారు. తప్పయింది సరి చేస్తామన్నారని చెప్పారని.. కానీ పేదలు ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ÷ఔములు విక్రయిస్తేనే రాష్ట్రాభివృద్ధి అంటున్నారని రేవంత్ ప్రభుత్వ తీరుపై నిప్పులు చెరిగారు. భూమి విక్రయాలను గొప్పగా చెబుతున్నారని ఎద్దేవా చేశారు. 22 ఏ రైతుల భూమి మీద పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుకు కష్టం వస్తే తహశీల్దార్ ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నారని తెలిపారు. భూభారతి తెస్తే రైతు కష్టం తీరుతుందని చెప్పారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి ఇల్లు, రెవెన్యూ మంత్రి భూములు కూడా 22 ఏలో పడ్డాయని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దరఖాస్తులు ఇప్పుడు ప్రజలకు చూపాలని డిమాండ్ చేశారు. గుంపు మేస్త్రి దరఖాస్తు బహిర్గతం చేయాలని సవాల్ విసిరారు. మీ భూములు ఏ దరఖాస్తులు లేకుండా 22 ఏలో నుంచి ఎలా తీసేస్తారని ఈ సందర్భంగా వారిని సూటిగా ప్రశ్నించారు. మరి రైతుల భూములు ఎందుకు తియడం లేదని వారిని సందేహం వ్యక్తం చేశారు. సిద్ధిపేట జిల్లాలో భూములు ఎవరికి తెలియకుండా మాయం అవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రాజెక్టుల పేరిట భూములు లాక్కున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మున్సిపల్ కార్మికులకు మూడు నెలలుగా జీతాలు కూడా ఇవ్వడం లేదంటూ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు.

ఇక్కడి భూములు విక్రయించి.. ఆ సూట్ కేసులు ఢిల్లీకి మోస్తున్నాడని సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు చేశారు. ఒకో ఏడాది అయితే కాంగ్రెస్‌లో కార్యకర్తలు ఎవ్వరు ఉండరని ఆందోళన వ్యక్తం చేశారు. రైతుల భూములు నిషేధిత జాబితాలో పెట్టిన కాంగ్రెస్‌ను నిషేధించాలని డిమాండ్ చేశారు.

సెప్టెంబర్ 7వ తేదీ లోగా 22 ఏ జీవో తొలగించకపోతే అసెంబ్లీని ముట్టడిస్తామని ప్రభుత్వాన్ని ఎంపీ రఘునందన్ రావు హెచ్చరించారు.

## ప్రతిష్టాత్మకంగా ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు తదితరులు హాజరయ్యారు. సమ్మిట్‌కు సంబంధించిన ప్రతి అంశాన్ని ఎప్పటికప్పుడు సమీక్షించి, అవసరమైన నిర్ణయాలు వేగంగా తీసుకునేలా ప్రజాభవన్‌లో ప్రత్యేకంగా వార్‌రూమ్ ఏర్పాటు చేయాలని భట్టి విక్రమార్క సూచించారు. రోజువారీగా ఏర్పాట్ల పురోగతిని పర్యవేక్షిస్తూ, వివిధ శాఖల మధ్య సమన్వయాన్ని ఈ వార్‌రూమ్ ద్వారా మరింత బలోపేతం చేయాలని అన్నారు. సమ్మిట్ నిర్వహణ కోసం ప్రత్యేక ఏర్పాట్ల కమిటీలను ఏర్పాటు చేసి, ప్రతి కమిటీకి సీనియర్ అధికారులను బాధ్యులుగా నియమించాలని ఆదేశించారు. అడ్వైజరీ కమిటీ, ఎగ్జిక్యూటివ్ కమిటీ, ఇన్విటేషన్ కమిటీ, హాస్పిటాలిటీ కమిటీ, ప్రోగ్రామ్ డిజైనింగ్ కమిటీ, మీడియా?కాంటాక్ట్ అండ్ కమ్యూనికేషన్ కమిటీ, ఎంఓయూ కమిటీ తదితర కమిటీలను ఏర్పాటు చేసి, సీనియర్ ఐఏఎస్ అధికారులకు బాధ్యతలు అప్పగించాలని సూచించారు. ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ 2026కు ప్రత్యేకమైన లోగోను రూపొందించాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. అడ్వైజరీ, ఎగ్జిక్యూటివ్ కమిటీలను త్వరితగతిన ఏర్పాటు చేసి , వారితో సమావేశాలు నిర్వహించి సమ్మిట్ కార్యాచరణపై చర్చించాలని తెలిపారు. సమ్మిట్‌లో పాల్గొనే ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులకు తెలంగాణలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను సమర్థవంతంగా వివరించేలా కార్యక్రమ రూపకల్పన ఉండాలని సూచించారు. సమ్మిట్‌కు విస్తృత అంతర్జాతీయ, జాతీయ ప్రచారం కల్పించడంలో భాగంగా అక్టోబర్ మొదటి లేదా రెండో వారంలో దేశ రాజధాని ఢిల్లీలో రైజర్ కార్యక్రమం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని భట్టి విక్రమార్క సూచించారు. విదేశీ దౌత్యవేత్తలు, కేంద్ర మంత్రులు, దేశంలోని వివిధ ప్రాంతాల్లో పనిచేస్తున్న తెలంగాణ అధికారులు, ఇతర ప్రముఖులను ఆహ్వానించేలా ప్రణాళిక సిద్ధం చేయాలని అన్నారు. ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్?2026పై ప్రింట్, ఎలక్ట్రానిక్, సామాజిక మాధ్యమాల్లో విస్తృత ప్రచారం నిర్వహించాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. హైదరాబాద్‌లోని ప్రధాన కూడళ్లు, కీలక ప్రాంతాల్లో హోర్డింగులు ఏర్పాటు చేసి సమ్మిట్‌పై ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. సమ్మిట్ ఏర్పాట్లకు సంబంధించి అన్ని శాఖల అధికారులను సమన్వయం చేస్తూ రోజువారీ పురోగతి నివేదికను రూపొం దించి తనకు అందజేయాలని ఎలానింగ్ సెక్రటరీ గౌరవ్ ఉప్పల్‌ను డిప్యూటీ సీఎం ఆదేశించారు. ప్రతి కమి టీకి అప్పగించిన బాధ్యతలు, వాటి అమలు తీరు, పెండింగ్ అంశాలు, తీసు కోవాల్సిన తదుపరి చర్యలను నివేదికలో పొందుపరచాలని సూచించారు. తెలంగాణను పెట్టుబడులకు అత్యుత్తమ గమ్యస్థానంగా ప్రపంచానికి పరి చయం చేసేలా ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ 2026ను నిర్వహించాలని, ఇందుకోసం ప్రభుత్వంలోని అన్ని శాఖలు ఒకే లక్ష్యంతో సమన్వయంతో పనిచేయాలని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఎనర్జీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ నవీన్ మిట్టల్, ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా పాల్గొన్నారు.

## కృష్ణా జలాలు తోచుకుపోతుంటే చోద్యం

**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 31:** కృష్ణా జలాలలను ఎపి తరలించుకు పోతున్నా ఇంకెప్పుడు మేల్కొంటారని మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ నేత హరీశ్ రావు మండి పడ్డారు. నీటి కేటాయింపులు లేకున్నా.. వరద జలాలు రాకున్నా.. వెలిగొండ ప్రాజెక్టు ద్వారా ఏపీ ప్రభుత్వం బేసిన్ దాటి కృష్ణా జలాలను యథేచ్ఛగా తరలిస్తుంటే సీఎం రేవంత్‌రెడ్డి చోద్యం చూస్తుండటం తెలంగాణకు తీరని ద్రోహమని హరీశ్ రావు మండిప డ్డారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు చేశారు. ఒకవైపు ఎల్‌నినో ప్రభావంతో తెలంగాణలో సాగునీటి కష్టాలు తీవ్రమవుతుంటే.. మరోవైపు ఏపీ ప్రభుత్వం తెలంగాణ నీటి హక్కులపై దండెత్తి కృష్ణా జలాలను అడ్డగోలుగా తరలిస్తోంది. కృష్ణా బేసిన్‌లో భాగమైన భీమా, కల్వకుర్తి, నె÷-టటెంపాడు, కోయిల్‌సాగర్ ప్రాజెక్టులకు నీళ్లు లేక ఆయకట్టలు ఎండిపోతుంటే.. మరోవైపు బేసిన్‌తో సంబంధం లేని ప్రాంతాలకు ఏపీ నిబంధనలు ఉల్లంఘిస్తూ, యథేచ్ఛగా నీటిని తరలిస్తోంది. మాల్యాల, ముచ్చుమర్రి, పోతిరెడ్డిపాడు, నాగార్జున సాగర్ కుడి కాల్వ.. ఇప్పుడు వెలిగొండ! తెలంగాణ వాటా నీటిని ఏపీ తరలిస్తున్నా రేవంత్ ప్రభుత్వం ఎందుకు నోరు మెదపడం లేదు? రంగారెడ్డి, పాలమూరు, నల్లగొండ సహా తెలంగాణ రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న తీరని ద్రోహం ఇది. తెలంగాణకు దక్కాల్సిన కృష్ణా నీళ్లను మన పొలాలకు మళ్లించాల్సిన సీఎం రేవంత్.. ఏపీకి పరోక్షంగా ఎందుకు సహకరిస్తున్నారు? ప్రాజెక్టుల నిర్వహణ, నీటి వినియోగాన్ని పర్యవేక్షించాల్సిన కేఆర్‌ఎంబీ సైతం పట్టనట్లు వ్యవహరించడం దుర్మార్గం. తెలంగాణ ప్రయోజనాలను కాపాడాల్సిన సంస్థే ప్రేక్షకపాత్ర పోషిస్తే.. రాష్ట్ర నీటి హక్కులను ఎవరు కాపాడాలి? కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వెంటనే స్పందించాలి. కేఆర్‌ఎంబీపై ఒత్తిడి తెచ్చి, తెలంగాణలోని కృష్ణా బేసిన్ ప్రాజెక్టులను నింపి, ఆయకట్టుకు నీటి సరఫరా జరిగేలా చూడాలని బీఆర్‌ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నాం' అని హరీశ్ రావు అన్నారు.

## తండ్రి, బిడ్డను విడదీసిన ప్రశాంత్‌రెడ్డి

**తొలి అక్షరం/నిజామాబాద్, ఆగస్టు 31:**'బంగారు తెలంగాణ కాదు.. బహుజన తెలంగాణే తమ లక్ష్యం' అని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. పదవుల కోసం కాకుండా ప్రజల జీవితాల్లో గుణాత్మక మార్పు తీసుకురావాలన్న సంకల్పంతో పార్టీని ఏర్పాటుచేశానని తెలిపారు. వచ్చే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో అన్ని స్థానాల్లో పోటీ చేస్తామని, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో నిజామాబాద్ జిల్లాలో ఐదుకు ఐదు సీట్లు గెలుస్తామని ప్రకటించారు. పార్టీ ఏర్పాటు అనంతరం తొలిసారి నిజామాబాద్ వచ్చిన కవితకు ఇందల్వాయి టోల్‌గేట్ వద్ద నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. అనంతరం నిర్వహించిన 'పాంచజన్య సంకల్ప సభ'లో ఆమె మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలుచేయడంలో విఫలమైందని ఆరోపించారు. రైతులు, నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావిస్తూ ప్రభుత్వాన్ని నిలదీశారు. కాంగ్రెస్‌ను ప్రశ్నించాల్సిన బీఆర్‌ఎస్ కూడా మౌనం వహిస్తోందని విమర్శించారు**వేముల ప్రశాంత్‌రెడ్డిని క్షమించను...** బీఆర్‌ఎస్ మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డిపై కవిత తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తనను, తన తండ్రి కేసీఆర్‌ను రాజకీయం గా దెబ్బతీయడంలో ఆయనదే ప్రధాన పాత్ర అని ఆరోపించారు.

# కిర్గిస్థాన్‌లో ఇరాన్ అధ్యక్షుడితో మోడీ భేటీ

(మొదటి పేజీ తరువాయి)

పెషిన్యాన్‌తోనూ ప్రధాని మోదీ భేటీ అయ్యారు. పెజెష్కియాన్, మోదీ మధ్య ఎటువంటి సంభాషణ జరిగిందో ఇంకా స్పష్టంగా తెలియదు. కానీ హోర్ముజ్ జలసంధి అంశంలో చర్చ జరిగి ఉంటుందని నిపుణులు భావిస్తున్నారు. పెజెష్కియాన్, మోదీ మధ్య జరిగిన భేటీ గురించి భారత్‌లో ఇరాన్ ఎంబసీ తన సోషల్ మీడియాలో పోస్టు చేసింది. అయితే అమెరికాకు వ్యతిరేకంగా శక్తులను ఏకీకరించేందుకు పెజెష్కియాన్ ఎస్‌సీవో మీటింగ్‌లో పాల్గొంటున్నారు.

# బాణాసంచా కర్మాగారంలో భారీ పేలుడు

(మొదటి పేజీ తరువాయి)

అగ్ని ప్రమాదం జరిగింది. ఓ బాణసంచా కర్మాగారంలో భారీ పేలుడు సంభవించి 11 మంది మృతిచెందగా.. మరో ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ దారుణ ఘటన పిప్రి పోలీస్ స్టేషన్ పరిధి మనోరి గ్రామంలో చోటుచేసుకుంది. మృతులను ప్రియాంజలి (5), ప్రవీణ్ సింగ్ (13), జహన్వి (12), ఆదిత్య (12), ఆదిత్య (8), రవి (8), అంజు (32), జ్ఞాన్ సింగ్ (40), విక్రమ్ సరోజ్ (35), అన్ష్ (6), నానా (4)గా పోలీసులు గుర్తించారు. మృతులంతా ఫ్యాక్టరీ చుట్టుపక్కల నివసిస్తున్న వారేనని అధికారులు తెలిపారు. సోమవారం మధ్యాహ్నం వేళ బాణసంచా కర్మాగారంలో ఒక్కసారిగా భారీ పేలుడు సంభవించింది. ఈ పేలుడు స్థానికంగా బీభత్సం సృష్టించింది. భారీ శబ్దంతో పేలుడు జరగడంతో ఫ్యాక్టరీ చుట్టుపక్కల ఇళ్లని పూర్తిగా ధ్వంసమయ్యాయి. తీవ్రంగా గాయపడిన 16 మందిని ప్రయాగ్‌రాజ్‌లోని ఎస్‌ఆర్‌ఎన్ ఆస్పత్రికి తరలించగా.. 11 మంది చికిత్సపొందుతూ మరణించారని జిల్లా మేజిస్ట్రేట్ అమిత్ పాల్ తెలిపారు. మరో ఐదుగురికి చికిత్స అందుతోందని ఆయన వెల్లడించారు. ఈ ఘటనలో మొత్తం 18 మందికి పైగా గాయపడినట్లు అధికారులు అనుమానిస్తున్నారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. శిథిలాలను తొలగిస్తూ వాటి కింద చిక్కుకున్న వారి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఈ ప్రమాదంపై ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తీవ్ర దిగ్భ్రాం÷-రతి వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. 'కౌశాంబి జిల్లాలో ప్రమాదం తీవ్రంగా బాధించింది. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. గాయపడిన వారికి సరైన వైద్య చికిత్స అందేలా చూడాలని, బాధిత కుటుంబాలకు అన్ని విధాలా సహాయం అందించాలని స్థానిక అధికారులకు ఆదేశాలు జారీ చేశాం. మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికీ రూ.2లక్షలు, గాయపడిన వారికి ఒక్కొక్కరికీ రూ.50 వేల చొప్పున ఆర్థిక సహాయం అందించాలని ఆదేశాలు జారీ చేశాం' అని ఎక్స్ వేదికగా పోస్టు చేశారు.

# కేసీఆర్ తన పదవికి రాజీనామా చేయాలి

**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 31:** కేసీఆర్ 1000 రోజుల్లో కోటి 24 లక్షల 40 వేల రూపాయలు జీతం తీసుకున్నా రు. ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగి 365 రోజులు ఉద్యోగానికి హాజరు కాకపోతే డిస్మిస్ చేస్తారు. మరి కేసీఆర్‌ను ఏం చేయాలి. ప్రతిపక్ష నాయకుడి హోదా ఉన్నందుకు ఆయనకు ఇన్నిరోజులు సెక్యూరిటీ, ఇల్లు, బులెట్ ప్రూఫ్ వాహనాలు తదితర వసతుల కోసం ప్రభుత్వం రూ.21 కోట్లు ఖర్చు చేసింది. కేసీఆర్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలి. ఆయన రాజీనామా కోరుతూ ప్రజలు ఊరూరా ఆందోళనలు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. అంబర్‌పేట సభలో సిఎం మాట్లాడుతూ కేసీఆర్‌కు.. నాకు పోలిక ఏంటి..? కేసీఆర్ సీఎం అయితే ఆయన కుటుంబ సభ్యులు, బంధువులకు పదవులు కట్టబెట్టారు. నేను సీఎం అయ్యాక ఎస్సీ, ఎస్టీ, బీసీలకు పదవులు ఇచ్చాం. దేశంలోనే ప్రధాన ప్రతిపక్ష నేత వైఫల్యం చెందిన ఏకైక రాష్ట్రం తెలంగాణ. పదేళ్లలో మీరు ఏం చేశారో.. రెండున్నరేళ్లలో.. మేం ఏం చేశామో అసెంబ్లీలో చర్చకు సిద్ధం. ఈ వెయ్యి రోజుల్లో జనం కోసం కేసీఆర్ ఒక్కసారైనా బయటకు వచ్చారా? ఈ వెయ్యి రోజుల్లో ప్రధాన ప్రతిపక్ష నేత రూ.22.24 కోట్ల ప్రభుత్వ వేతనం తీసుకున్నారు. రేపటి నుంచి 6 రోజులపాటు ప్రధాన ప్రతిపక్ష నేత రాజీనామా చేయాలంటూ ఆందోళనలు చేయాలి.' అని ప్రతిపక్ష నేతపై సీఎం రేవంత్ ఘాటైన విమర్శలు చేశారు.

ఉస్మానియా ఆసుపత్రిని 2 వేల పడకలతో కడుతున్నాం. వచ్చే ఏడాదిలో ప్రారంభిస్తాం. సనత్‌నగర్ టిమ్స్‌కు మర్రిచెన్నారెడ్డి పేరు, అల్వాల్‌లో ఉన్న టిమ్స్‌కు టి.అంజయ్య పేరు, ఎల్బీనగర్ టిమ్స్‌కు కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు, వరంగల్‌లో ఉన్న టిమ్స్‌కు ప్రొ.జయశంకర్ పేరు పెడతాం. బ్రిటిష్ హయాంలో 1931లో కులగణన చేస్తే.. 100 ఏళ్లలో మళ్లీ కులగణన చేసేందుకు ఈ దేశంలో ఏ నాయకుడు ధైర్యం చేయలేదు. జనగణన, కులగణన చేస్తారా లేదా గద్దె దిగుతారా అని తెలంగాణ సమాజం ప్రధాని మోదీకి సవాల్ విసిరిందన్నారు.

# భూభారతితో దశాబ్దాల భూసమస్యలకు చెక్

**తొలి అక్షరం/మహబూబాబాద్,ఆగస్టు 31:** రాష్ట్రంలో రైతులు, భూ యజమానులు ఎదుర్కొంటున్న దశాబ్దాల భూ సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ వారికి భరోసా కల్పిస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. భూ భారతి రీ-సర్వే ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపు తున్నామని తెలిపారు. మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం నారాయణ పురంలో దాదాపు 60 ఏళ్లుగా పరిష్కారం కాని అసైన్డ్ భూముల సమస్యను భూ భారతి రీ-సర్వే ద్వారా పరిష్కరించి, 780 మంది రైతులకు 1,378 ఎకరాలకు సంబంధించిన భూ ఆ ధార్‌తో కూడిన పట్టా దార్ పాస్ బుక్కులను మంత్రి గారు పంపిణీ చేశారు. సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ.. తెలంగాణలో 125 ఏళ్ల క్రితం భూ సర్వే జరిగిందని, ఆ తర్వాత ఇంతవరకు సమగ్ర సర్వే జరగలేదని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నూ, ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన తర్వాత పదేళ్లు పాలించిన గత ప్రభుత్వం కూడా భూముల సమగ్ర సర్వేపై కనీసం ఆలోచన చేయలేదని విమర్శించారు. ÷ఎఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారి నాయకత్వంలో ప్రజాప్రభుత్వం ఏర్పడిన తర్వాత భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం విప్లవాత్మక సంస్కరణలకు శ్రీకారం చుట్టిందన్నారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి స్థానంలో భూ యజమానులకు అండగా నిలిచేలా భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చామని తెలిపారు. రాష్ట్రాన్ని భూ వివాదాలు లేని తెలంగాణగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ సంకల్పమన్నారు. ÷-రతి అంగుళం భూమిని సర్వే చేసి, క్యూఆర్ కోడ్, మ్యాప్‌తో కూడిన పట్టాదార్ పాస్ బుక్కులను రైతులు, భూ యజమానులకు అందిస్తున్నామని చెప్పారు. నాలుగు రోజుల క్రితం తుంగతుర్తిలో 13 గ్రామాలకు చెందిన రైతులకు 3,400 ఎకరాలకు పట్టాలు అందించామని, ఇప్పుడు నారాయణపురంలో 780 మంది రైతులకు పట్టాలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఇవన్నీ భూభారతి ద్వారానే సాధ్యమవుతున్నాయని అన్నారు. నారాయణపురంలో ఇంకా తాతల కాలం నుంచి సాగు చేసుకుంటున్న సుమారు 150 ఎకరాల అసైన్డ్ భూమికి సంబంధించిన సమస్యను కూడా త్వరలో పరిష్కరించి రైతులకు న్యాయం చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ÷ూష్ట్రంలోని మారుమూల ప్రాంతాలకు సైతం సంక్షేమ పథకాలను అందిస్తున్నామని మంత్రి తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ప్రతి అర్హుడికి న్యాయం చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. వచ్చే ఎన్నికల్లో ఇందిరమ్మ ఇళ్లు ఉన్న గ్రామాలు, వార్డుల్లోనే ఓట్లు అడుగుతామని అన్నారు. ఇందిరమ్మ పరిపాలనలో రాష్ట్రంలో 25 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంపిణీ చేశామని గుర్తుచేస్తూ.. బీఆర్‌ఎస్ పాలనలో ప్రజలకు అందుబాటులో లేని గత రెవెన్యూ మంత్రులు ఇప్పుడు భూ సమస్యలపై మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. పదేళ్లు అధికారంలో ఉండి దశాబ్దాలుగా ప్రజలు భూ సమస్యలతో ఇబ్బందులు పడుతుంటే పట్టించుకోని బీఆర్‌ఎస్‌కు ఇప్పుడు ప్రజాప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు లేదని మంత్రి స్పష్టం చేశారు. మంచి పనితీరు కనబరిచే అధికారులను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని, అక్రమాలకు పాల్పడే వారిపై చర్యలు తీసుకోవడంలో ఎట్టి పరిస్థితుల్లోనూ వెనుకాడబోమన్నారు. 22ఏ నిషేధిత జాబితా, భూ సమస్యలు తదితర అంశాల్లో నిబంధనలకు విరుద్ధంగా సొంత నిర్ణయాలు తీసుకోవద్దని అధికారులను ఆదేశించారు. నిబంధనలకు విరుద్ధంగా ఉత్తర్వులు జారీ చేసి ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకురావడానికి ఎట్టి పరిస్థితుల్లోనూ అవకాశం ఇవ్వొద్దన్నారు. అధికారులు కార్యాలయాలకే పరిమితం కాకుండా ప్రతి నెల కనీసం ఒకటి, రెండు సార్లు క్షేత్రస్థాయిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని తక్షణ పరిష్కారం చూపాలని సూచించారు. ప్రజాప్రతినిధుల సమీక్షా సమావేశాలకు డిప్యూటేషన్ పేరుతో సంతకాలు చేసి కొందరు తహసీల్దార్లు/ఎంఆర్వోలు హాజరు కాకపోవడంపై మంత్రి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# వైద్య విద్య ఫీజుల పెంపును వెంటనే ఉపసంహరించాలి

**ప్రైవేటు వైద్య కళాశాలల్లో ఫీజుల పెంపుతో విద్యార్థులపై పెరగనున్న ఆర్థిక భారం**

**తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ యువజన విభాగం రాష్ట్ర నాయకులు ఉప్పు కృష్ణ**




**తొలి అక్షరం/చౌటుప్పల్. ఆగష్టు 31:** ప్రైవేటు అన్‌ఎయిడెడ్ వైద్య, దంత కళాశాలల్లో రెండు వేల ఇరవై ఆరుఇరవై ఏడు విద్యా సంవత్సరానికి వైద్య విద్య ఫీజులను పెంచుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ యువజన విభాగం రాష్ట్ర నాయకులు ఉప్పు కృష్ణ తీవ్రంగా వ్యతిరేకించారు. వైద్య విద్యలో అండర్ గ్రాడ్యుయేట్ కోర్సుల ఫీజులను పది శాతం, పీజీ, సూపర్ స్పెషాలిటీ కోర్సుల ఫీజులను పదిహేను శాతం పెంచడం వల్ల ఇప్పటికే భారీ ఫీజులు చెల్లిస్తున్న విద్యార్థులు, వారి కుటుంబాలపై మరింత ఆర్థిక భారం పడుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.వైద్య విద్యను సామాన్య, మధ్యతరగతి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాల్సిన ప్రభుత్వం ఫీజులను మరింత పెంచడం ద్వారా వైద్య విద్యను ఖరీదైనదిగా మార్చడం సరికాదన్నారు. అధిక ఫీజుల కారణంగా విద్యార్థులు విద్యా రుణాలు, కుటుంబాల ఆర్థిక వనరులపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని, ఇలాంటి సమయంలో ఫీజుల పెంపు వారి భవిష్యత్తుపై మరింత భారాన్ని మోపుతుందని పేర్కొన్నారు.ప్రభుత్వ వైద్య కళాశాలల్లో సీట్ల సంఖ్యను పెంచడంతో పాటు, కొత్త ప్రభుత్వ వైద్య కళాశాలలను బలోపేతం చేసి నాణ్యమైన వైద్య విద్యను తక్కువ ఖర్చుతో అందుబాటులోకి తీసుకురావాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ప్రైవేటు కళాశాలలు వసూలు చేసే ఫీజులను సమర్థవంతంగా నియంత్రించి విద్యార్థులపై అనవసరమైన ఆర్థిక భారాన్ని మోపకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.పీజీ వైద్యుల స్టైఫండ్‌ను మూడు శాతమే పెంచుతామంటూ, పీజీ వైద్య విద్య ఫీజులను మాత్రం పదిహేను శాతం ఎలా పెంచుతారు? అని ఉప్పు కృష్ణ ప్రశ్నించారు. వైద్య విద్యార్థుల శ్రమకు తగిన గుర్తింపు, న్యాయమైన స్టైఫండ్ ఇవ్వకుండా మరోవైపు వారి విద్యా ఖర్చులను పెంచడం ప్రభుత్వ ద్వంద్వ వైఖరికి నిదర్శనమని విమర్శించారు.కాబట్టి ప్రైవేటు అన్‌ఎయిడెడ్ వైద్య, దంత కళాశాలల్లో రెండు వేల ఇరవై ఆరుఇరవై ఏడు విద్యా సంవత్సరానికి ప్రకటించిన అండర్ గ్రాడ్యుయేట్ కోర్సులపై పది శాతం, పీజీ మరియు సూపర్ స్పెషాలిటీ కోర్సులపై పదిహేను శాతం ఫీజు పెంపును ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ యువజన విభాగం రాష్ట్ర నాయకులు ఉప్పు కృష్ణ డిమాండ్ చేశారు.

# 1,000 రోజులు గడిచినా హామీలు అమలు కాలేదు

**• సెప్టెంబర్ 2 నుంచి 8 వరకు**

**మునుగోడులో బిఆర్ఎస్ ప్రజా ఉద్యమాలు**



**తొలి అక్షరం/చౌటుప్పల్ ఆగష్టు 31:** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1,000 రోజులు పూర్తవుతున్నా ఎన్నికల హామీలు అమలు కాలేదని మాజీ ఎమ్మెల్యే, బి ఆర్ ఎస్ నాయకులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి విమర్శించారు. ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీసేందుకు సెప్టెంబర్ 2 నుంచి 8 వరకు మునుగోడు నియోజకవర్గంలో బి ఆర్ ఎస్ ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.సెప్టెంబర్ 2న మునుగోడులో ఆరు గ్యారంటీల వైఫల్యంపై ధర్నా, 3న చౌటుప్పల్‌లో రైతుల సమస్యలపై నిరసన, 4న చండూరులో వంటా–వార్పు, 6న గ్రామాల్లో పారిశుద్ధ్య సమస్యలపై ఆందోళనలు, 7న సంస్థాన్ నారాయణపూర్‌లో 420 హామీల అమలుపై వినతిపత్రాలు, 8న నల్గొండలో ముగింపు కార్యక్రమం నిర్వహిస్తామని చెప్పారు.ప్రజల సమస్యలు పరిష్కరించే వరకు బి ఆర్ ఎస్ ప్రజల గొంతుకగా పోరాటం కొనసాగిస్తుందని ప్రభాకర్ రెడ్డి స్పష్టం చేశారు. కార్యక్రమాల్లో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# అభివృద్ధిలో ఆదర్శంగా ఖమ్మం జిల్లా: మంత్రి తుమ్మల

**స్థానిక కాటన్ మార్కెట్ నుండి ప్రకాశ్ నగర్ మీదుగా దంసలాపురం రోడ్డు వరకు బీటీ రోడ్, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి**







**తొలి అక్షరం/ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆగస్టు- 31:** సమగ్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. సోమవారం మంత్రి, స్థానిక ప్రకాశ్ నగర్ లో కాటన్ మార్కెట్ నుండి ప్రకాశ్ నగర్ మీదుగా ఎస్ వి ఎం స్కూల్, దంసలాపురం రోడ్డు వరకు రూ. 12 కోట్లతో నిర్మించే బీటీ రోడ్డు, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు పనులకు శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ, తనకు ప్రజాశ్రేయస్సే ముఖ్యమని, తాను ఎప్పుడూ పదవులను ఆశించలేదని, కేవలం ప్రజల ఆకాంక్షలు, ఒత్తిడి మేరకే రాజకీయాల్లో కొనసాగుతున్నానని తెలిపారు. స్వార్థ రాజకీయాలకు అతీతంగా ప్రజలకు సేవ చేయడమే తన జీవిత లక్ష్యమని పేర్కొన్నారు. ఖమ్మం ప్రజలు తనపై ఉంచిన నమ్మకానికి, ఇచ్చిన ఆదరణకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని, అభివృద్ధి రూపంలో ఆ రుణం తీర్చుకుంటానని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. వ్యవసాయ శాఖ మంత్రిగా రాష్ట్రంలోని లక్షలాది మంది రైతులు, రైతు కూలీల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నానని తెలిపారు. ఖమ్మం నియోజకవర్గానికి అవసరమైన విద్యా, వైద్య, రహదారుల నిర్మాణంతో పాటు మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు. నియోజకవర్గ ప్రజలు కోరిన, తన దృష్టికి వచ్చిన ప్రతీ సమస్యను పరిష్కరిస్తానని మంత్రి తెలిపారు. రాజకీయ వర్గాలు, కులమతాలకు అతీతంగా ప్రజాస్వామ్య విలువలను గౌరవిస్తూ అందరి సహకారంతో ఖమ్మం రూపురేఖలు మారుస్తామని మంత్రి అన్నారు. ఖమ్మం పట్టణాన్ని అన్ని రంగాల్లో రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలపడమే తమ ఏకైక కోరిక అని, నియోజకవర్గంలో రవాణా, తాగునీరు, శాంతిభద్రతల పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు. హైదరాబాద్ తర్వాత ఆ స్థాయిలో వేగంగా అభివృద్ధి చెందుతున్న పట్టణం ఖమ్మమేనని తెలిపారు. పట్టణంలోని అన్ని వర్గాల ప్రజలు ఆర్థికంగా, వ్యక్తిగతంగా అభివృద్ధి చెందేలా మౌళిక వసతులు కల్పిస్తామన్నారు. ప్రజలందరూ అంగీకరిస్తే 100 సంవత్సరాల భవిష్యత్తు అవసరాలకు సరిపడేలా రోడ్ల వెడల్పు, అభివృద్ధి బాధ్యతను తాను తీసుకుంటానని మంత్రి అన్నారు.ఖమ్మం పట్టణంలో మంచినీటి సమస్య లేకుండా చేసేందుకు ముఖ్యమంత్రి రూ. 250 కోట్లు మంజూరు చేశారన్నారు. పట్టణంలో ఓవర్ హెడ్ ట్యాంకులు నిర్మించి, 24 గంటల పాటు మంచినీరు అందించేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. పట్టణంలో దౌర్జన్యాలు, కబ్జాలు, అక్రమ కేసులకు తావులేకుండా శాంతిభద్రతలను కాపాడాలన్నారు. తప్పు చేసిన వారికి కఠిన శిక్ష పడాలని, అయితే ఎలాంటి తప్పు చేయని అమాయకులు, పేద ప్రజలు ఇబ్బంది పడకుండా అధికారులు న్యాయబద్ధంగా వ్యవహరించాలని సూచించారు. రోడ్లు, డ్రైనేజీలు, ప్రభుత్వ భవనాలు వంటి అభివృద్ధి పనులను ప్రభుత్వం చేపడుతుందని, వాటిని సక్రమంగా నిర్వహించి సంరక్షించుకోవాల్సిన బాధ్యత ఖమ్మం ప్రజలపైనే ఉందని మంత్రి అన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ కమీషనర్ సునీల్ దత్, మాజీ ఎమ్మెల్సీ, బాలసాని లక్ష్మీనారాయణ గౌడ్, ఖమ్మం జిల్లా పార్టీ అధ్యక్షులు, నూతి సత్యనారాయణ గౌడ్, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతరావు, మాజీ కార్పొరేటర్ ,గజ్జల లక్ష్మి వెంకన్న ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలి...

**- ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన అదనపు కలెక్టర్లు**





**తొలి అక్షరం/ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆగస్టు- 31:** ప్రజావాణి దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు.భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) ఖమ్మం జిల్లా కమిటీ కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు జిల్లాలో ఉన్న విద్య, వైద్య, ఇతర అంశాలను సూచిస్తూ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ దరఖాస్తు సమర్పించగా, జిల్లా పరిధిలో సంబంధిత సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ తెలిపారు.కామేపల్లి మండలం గోవింద్రాల గ్రామ పంచాయతీకి చెందిన సంతోష్ లకావత్ గ్రామంలో ప్రత్యేక అధికారి పాలన కాలంలో సుమారు 9 లక్షల రూపాయల వరకు జరిగిన బిల్లుల చెల్లింపులపై సమగ్ర విచారణ, ప్రత్యేక ఆడిట్ నిర్వహించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డిప్యూటీ సీఈఓ ఖమ్మంకు రాస్తూ సెప్టెంబర్ 9 నాటికి విచారణ జరిపి రిపోర్టు సమర్పించాల్సిందిగా అదనపు కలెక్టర్ ఆదేశించారు. కల్లూరు మండలం తాళ్లూరి వెంకటాపురం గ్రామానికి చెందిన పాశం నాగేశ్వరరావు తన కుమార్తె పాశం ప్రియమణిని లంకపల్లి బిసి గురుకులం నుంచి రెబ్బవరం బీసీ గురుకులం పాఠశాలకు మార్చాల్సిందిగా కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఆర్సిఓ బిసి సంక్షేమ అధికారికి రాస్తూ చర్యలు తీసుకోవాలని అన్నారు.తిరుమలాయపాలెం మండలం తాళ్లచెరువు గ్రామానికి చెందిన జోగుపర్తి బుచ్చమ్మ తన భర్త మరణించిన తర్వాత తనకు తెలియకుండా భర్త పేరు మీద ఉన్న ఆరు ఎకరాల 30 గుంటల భూమి తన కుమారుడు, కోడలు వారి పేరు మీద పాస్ పుస్తకం చేయించుకున్నారని, ఇప్పుడు తన సంరక్షణకు కూడా ఎటువంటి సహాయం చేయడం లేదని తన పోషణ పరంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా సంక్షేమ అధికారికి రాస్తూ సీనియర్ సిటిజన్ చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాస రావు, తదితరులు పాల్గొన్నారు.

# నేత్రదానం చేయండి మరో ఇద్దరి జీవితాల్లో వెలుగులు నింపండి... అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ

**ఆగస్టు 25 నుంచి సెప్టెంబర్ 8 వరకు**

**41వ నేత్రదాన పక్షోత్సవాలు**

**మరణించిన 6 నుంచి 8 గంటల్లోపు నేత్రదానం చేయాలి**

**ఒకరి నేత్రదానంతో ఇద్దరికి చూపు లభించే అవకాశం**

**కళ్లద్దాలు వాడేవారు, మధుమేహం, బీపీ, ఆస్తమా ఉన్నవారు కూడా నేత్రదానం చేయవచ్చు**

**ఐడీఓసీలో నేత్రదానంపై అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్లు**





**తొలి అక్షరం/ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆగస్టు- 31:** నేత్రదానం చేయడం ద్వారా మరో ఇద్దరి జీవితాల్లో వెలుగులు నింపవచ్చని అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన నేత్రదాన అవగాహన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు డాక్టర్ పి. శ్రీజతో పాటు అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేత్రదాన ప్రాధాన్యత, అర్హతలు, నేత్రదానం సమయంలో పాటించాల్సిన జాగ్రత్తలు, ఖమ్మం నేత్రనిధి అందిస్తున్న సేవలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ 41వ నేత్రదాన పక్షోత్సవాల్లో భాగంగా ఆగస్టు 25 నుంచి సెప్టెంబర్ 8వ తేదీ వరకు నిర్వహిస్తున్న నేత్రదాన అవగాహన కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. "నేత్రదానం చేయండి మరోకరి జీవితంలో వెలుగులు నింపండి" అనే సందేశంతో ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. నేత్రదానం ఎవరైనా చేయవచ్చని తెలిపారు. కళ్లద్దాలు వాడేవారు, మధుమేహం, బీపీ, ఆస్తమా వంటి వ్యాధులతో బాధపడేవారు, కంటిశుక్లాల ఆపరేషన్ చేయించుకున్న వారు కూడా నేత్రదానం చేయవచ్చని పేర్కొన్నారు. కామెర్లు, ఎయిడ్స్, బ్లడ్ క్యాన్సర్ కారణంగా మరణించిన వారు నేత్రదానానికి అనర్హులని, ఇతర కారణాలతో మరణించిన వారు ఏ వయస్సులోనైనా నేత్రదానం చేయవచ్చని తెలిపారు.ఒకరి నేత్రదానం ద్వారా ఇద్దరు అంధులకు చూపు లభించే అవకాశం ఉంటుందని అదనపు కలెక్టర్ తెలిపారు. నేత్రదానం వల్ల మృతదేహం ముఖాకృతిలో ఎలాంటి మార్పు ఉండదని, కంటి పై పొర అయిన లికార్నియాను మాత్రమేలి సేకరిస్తారని చెప్పారు. నేత్రదానం చేసిన వ్యక్తి మరణించిన అనంతరం కుటుంబ సభ్యులు ఎలాంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని, నేత్రదానం ఒక మహత్తర సేవగా గుర్తించాలని కోరారు.మరణించిన వ్యక్తి నుంచి 6 నుంచి 8 గంటల్లోపు నేత్రాలను సేకరించాల్సి ఉంటుందని అదనపు కలెక్టర్ తెలిపారు. మరణించిన వెంటనే కళ్లను మూసి వాటిపై తడి గుడ్డ లేదా ఐస్ ముక్క ఉంచాలని, తల క్రింద రెండు దిండ్లు ఎత్తుగా ఉంచాలని, ఫ్యాన్‌ను ఆఫ్ చేయాలని సూచించారు. మరణం సంభవించిన వెంటనే ఖమ్మం నేత్రనిధికి సమాచారం అందించడం ద్వారా సకాలంలో నేత్రదానం చేయడానికి అవకాశం ఉంటుందని తెలిపారు.తమ చుట్టుపక్కల ఎవరైనా మరణించి నప్పుడు వారి కుటుంబ సభ్యులను నేత్రదానానికి ప్రోత్సహించి ఖమ్మం నేత్రనిధికి సమాచారం అందించాలని సూచించారు. "సర్వేంద్రియానాం నయనం ప్రధానం నేత్రదానం శ్రేష్ఠదానం" అనే సందేశాన్ని ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని తెలిపారు.నేత్రదానం చేసిన వారి భౌతికకాయాన్ని ఖమ్మం పట్టణంలోని ఆసుపత్రుల నుంచి వారి స్వస్థలానికి తరలించేందుకు ఖమ్మం నేత్రనిధి ఆధ్వర్యంలో ఉచిత వ్యాన్ సౌకర్యం అందుబాటులో ఉందని తెలిపారు. అంతిమయాత్ర సమయంలో వైకుంఠధామం వరకు కూడా ఉచిత వాహన సౌకర్యం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. నేత్రదానం చేయదలచిన వారు లేదా నేత్రదానానికి సంబంధించిన వివరాల కోసం ఖమ్మం ఐ బ్యాంక్ సెల్ నంబర్లు 9397191919, 9247571995 నందు సంప్రదించాలని అదనపు కలెక్టర్ సూచించారు. నేత్రదానంపై కుటుంబ సభ్యులు, స్నేహితులు, ప్రజలకు అవగాహన కల్పిస్తూ నేత్రదాన ఉద్యమాన్ని మరింత విస్తృతం చేయాలని కోరారు.శ్రీఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డా. రామారావు, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, డిబిసిఎస్ డాక్టర్ బి. వెంకట నర్సయ్య, ఆప్తాలమిక్ సిబ్బంది ప్రవీణ్, నరేష్, కౌన్సిలర్ హరిప్రసాద్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సహకార సంఘాలకు వెంటనే ఎన్నికలు నిర్వహించాలి

**• నామినేషన్ పద్ధతికి స్వస్తి పలికి..**

**ప్రజాస్వామ్యబద్ధంగా పాలకవర్గాలను ఎన్నుకోవాలి**



**తొలి అక్షరం/చౌటుప్పల్ ఆగస్టు 31:** జిల్లాలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పాలకవర్గాలకు వెంటనే ఎన్నికలు నిర్వహించాలని రైతులు, సహకార సంఘాల సభ్యులు డిమాండ్ చేశారు. నామినేషన్ పద్ధతిలో పాలకవర్గాలను ఏర్పాటు చేయకుండా, సహకార సంఘాల సభ్యుల సమ్మతితో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు నిర్వహించాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు.జిల్లాలోని వివిధ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో పాలకవర్గాలు లేకపోవడంతో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 908 సహకార సంఘాల పాలకవర్గాల పదవీకాలాన్ని ఇప్పటికే రెండుసార్లు పొడిగించారని, ఇకపై ఆలస్యం చేయకుండా ఎన్నికలు నిర్వహించాలని కోరారు.తెలంగాణ సహకార సంఘాల చట్టం1964, కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం సహకార సంఘాలకు నిర్ణీత సమయంలో ఎన్నికలు నిర్వహించాల్సి ఉందని పేర్కొన్నారు. గతంలో ఎన్నికలు నిర్వహించాల్సిన సమయంలో వాటిని నిర్వహించకుండా పాలకవర్గాల పదవీకాలాన్ని పొడిగించడం వల్ల సహకార సంఘాల వ్యవస్థ బలహీనపడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రస్తుత ప్రభుత్వం ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు నిర్వహించకుండా నామినేషన్ పద్ధతిలో పాలకవర్గాలను నియమించేందుకు ప్రయత్నించడం సరికాదన్నారు. రైతుల ఆమోదం లేకుండా నామినేషన్ ద్వారా పాలకవర్గాలను నియమించడం సహకార సంఘాల చట్ట స్ఫూర్తికి విరుద్ధమని తెలిపారు.రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని జిల్లాలోని అన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు వెంటనే ఎన్నికలు నిర్వహించి, రైతులు ఎన్నుకున్న ప్రతినిధులతో నూతన పాలకవర్గాలను ఏర్పాటు చేయాలని వారు కోరారు. సహకార సంఘాలు రైతులకు మరింత సమర్థవంతంగా సేవలందించేలా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# రైల్వే స్టేషన్లో కొత్తగా ఏర్పాటు చేసిన విశ్రాంతి గదులు ఉన్నట్టే కానీ, ఉపయోగం లేవు?

**- ఇబ్బంది పడుతున్న ప్రయాణికులు, ప్రభుత్వ, ప్రైవేటు టీచర్స్**




**తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 31:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో లక్షల వెచ్చించి రైల్వే స్టేషన్ అధునాతనంగా విశ్రాంత గదులను నిర్మించడం వివిధ సౌకర్యాలు కల్పించడం జరిగింది, కానీ వాటిని ప్రజా సౌకర్యాల కోసం ఉపయోగించడం లేదు, ఎప్పుడు చూసిన, అడిగిన తాళం వేసి ఉండడం స్టేషన్ మాస్టర్ ని అడిగితే టికెట్ మాస్టర్ను అడగమనడం, టిక్కెట్ మాస్టర్ను అడిగితే స్టేషన్ మాస్టర్ ని అడగమనటం విశ్రాంత గదుల కోసం ప్రజలు ఇబ్బంది పడుతున్న పట్టించుకోని వైనం. ప్రజలు ప్రయాణికులు కోరుతున్న విశ్రాంతి గదులను ఉపయోగించకుండా నిరుపయోగంగా తాళాలు పెట్టడం ఎంతవరకు సమంజసం అని ప్రయాణికులు, ప్రజలు ప్రశ్నిస్తున్నారు? ఆధునికీకరణలో భాగంగా ఏర్పాటు చేసిన రైల్వే స్టేషన్ యొక్క విశ్రాంతి గదులను నిరుపయోగంగా ఉంచడంపై ప్రజలు, ప్రభుత్వ, ప్రైవేటు టీచర్లు, ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేయడం జరుగుతుంది. ఇప్పటికైనా ప్రజావాసతుల కోసం ఏర్పాటు విశ్రాంత గదులను ఉపయోగంలోకి తీసుకురావాలని ప్రజలు కోరుకోవడం జరుగుతుంది. రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల్లో మూత్ర విసర్జన తో పాటు వాతావరణాన్ని కలుషితం చేయడం జరుగు తుంది. దీనిపట్ల చుట్టుపక్కల ఉన్న పండ్లషాప్, పాన్ షాప్,హోటల్ యాజమాన్యాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# నెక్కొండ మండలంలోని పంట పొలాలను సందర్శించిన శాస్త్రవేత్తల బృందం

**తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 31:** వరంగల్ జిల్లా నెక్కొండ ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, వరంగల్ తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం, వరంగల్ శాస్త్రవేత్తల బృందం వ్యవసాయ శాఖ అనుబంధం తో నెక్కొండ మండలంలో ముదిగొండ, వెంకటాపుర్, అలంఖాని పేట గ్రామాలలో పత్తి, వరి పసుపు మరియు కూరగాయ పంటలలో రోగనిర్ధారణ సందర్శనలు చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్. ఆర్. శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ పత్తి పంటలో ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో రసం పీల్చేచే పురుగుల నివారణకై వేప నూనె (1500 పి పి ఎం ) ఎకరాకు లీటర్ మందు చొప్పున లేదా అసిఫేట్ ఎకరాకు 300 గ్రాములు చొప్పున లేదా ఫ్లనికామైడ్ 0.3 గ్రా చూపిన 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలని సూచించారు. అలాగే పిండి నల్లి ఉధృతి ఎక్కువగా ఉండటం గమనించారు. నివారణకు ఎకరాకు లీటర్ మందు వేప నూనె (1500 పిపిఎం ) మరియు అసిఫేట్ ఎకరాకు 400 గ్రాములు తో కలిపి లేదా ప్రొఫెనోఫాస్ 600 మీ. లీ. 200 లీటర్ల నీటిలో కలిపి



పిచికారి చేసుకోవాలని సూచించారు.వరి లో మొగి పురుగు నివారణకు ప్రధాన పొలంలో నాటు వేసిన తర్వాత పిలక దశలో ఎకరానికి 10 కిలోల కార్బో ఫ్యూరాన్ 3సిజి గుళికలు లేదా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ గుళికలు ఎకరానికి 8 కిలోలు చొప్పున లేదా క్లోరంట్రా నిలిప్రోలు గుళికలు ఎకరానికి నాలుగు కిలోల చొప్పున చల్లుకోవాలని సూచించారు. అలాగే ఉల్లి కోడు నివారణకు నాటు వేసిన 15 రోజులకు ఎకరానికి 10 కిలోల కార్బో ఫ్యూరాన్ 3సిజి గుళికలు చల్లుకోవాలని సూచించారు. పసుపు పంట లో దుంప కుళ్ళు మరియు దుంప పుచ్చు ఆశించే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు తెలియజేశారు. దుంపకుళ్ళు నివారణకు



మొక్క మొదట్లో వర్షపు నీరు నిలవకుండా జాగ్రత్తలు తీసుకొని, మెటల్ ఆక్సిల్ మరియు మాశీకోజెబ్ కలిగిన మందును 2.5 గ్రాములు లీటర్ నీటికి కలుపుకొని మొదలు తడిచేలా పిచికారి చేసుకోవాలి. దుంప పుచ్చు ఆశించకుండా దుంప ఈగ నివారణకు కార్బో ఫ్యూరాన్ 3 సిజి గుళికలను ఎకరానా 8 నుంచి 10 కిలోలు ఇసుకలో కలుపుకొని పొలమంతటా జల్లుకోవాలి.అలాగే పొటాష్ లోపం నివారణకు (13-0- 45) 5 గ్రా లీటరు నీటికి కలుపుకొని ఆకుల పై పిచికారీ చేసుకోవాలను సూచించారు.ఈ బృందంలో శాస్త్రవేత్తలు డా// రాజ్ కుమార్ తో పాటు వ్యవసాయ విస్తరణ అధికారులు లు నవీన్ అరుణ్ . రఘుపతి, అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

# ఖమ్మం ప్రకాష్ నగర్‌లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల







**తొలి అక్షరం/ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆగస్టు-31:** స్థానిక ప్రకాశ్ నగర్ లో కాటన్ మార్కెట్ నుండి ప్రకాశ్ నగర్ మీదుగా ఎస్ వి ఎం స్కూల్, దంసలాపురం రోడ్డు వరకు రూ. 12 కోట్లతో నిర్మించే బీటీ రోడ్డు, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు పనులకు , మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,శంఖుస్థాపన చేశారుఈ శంకుస్థాపన సభకు, శ్రీనివాస్ నగర్ నుండి, భారీ ర్యాలీ గా పాల్గొనడం జరిగింది, ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, వల్లూరి పట్టాభి, ధనాల శ్రీకాంత్ పతాని నరసింహారావు, నెల్లూరు చిన్న కొండయ్య, చింతల మల్లేశం, సామినేని సురేష్, దిరిశాల శ్రీనివాస్, ముత్యం కొండలు, సామినేని నరేంద్ర పతాని సురేష్, సామల సాయి, బట్టు వినయ్, రాగాపురం శ్రీను, వెంపటి గోపి, గురు స్వామి, తదితరులు పాల్గొన్నారు

# నీర్నేముల పాఠశాలలో ఉపాధ్యాయురాలి ఘన సన్మానం

**- పదవీ విరమణ పొందిన బేతోజు విజ్ఞేశ్వరరాణికి ఆత్మీయ వీడ్కోలు**







**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 31:** రామన్నపేట మండలం నీర్నేముల ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేస్తున్న బేతోజు విజ్ఞేశ్వరరాణి పదవీ విరమణ పొందిన సందర్భంగా శుక్రవారం ఘనంగా సన్మానించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్.రవి, ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, కృపారాణి, లింగస్వామి, మాధవి, భవాని, నవ్య, నవనీత మరియు ఇంద్రపాలనగరం కాంప్లెక్స్ హెచ్.ఎం కె.శేఖర్ ఆధ్వర్యంలో ఈ సన్మాన కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో రామన్నపేట మండల ఎంపీడీవో రాములు , ఎంఈఓ సురేందర్ రెడ్డి , నీర్నేముల గ్రామ సర్పంచ్ గోపాల్ రెడ్డి , ప్రముఖులు బంధుమిత్రులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ హౌసింగ్ సొసైటీ ఎన్నికల్లో డాక్టర్ ఆర్. మాధవరెడ్డి ప్రభంజనం

**- 15 స్థానాలకు 15 స్థానాల్లో ఘన విజయం..**

**భారీ మెజారిటీలతో క్లీన్ స్వీప్**



**తొలి అక్షరం/చౌటుప్పల్ ఆగస్టు 31:** జూబ్లీహిల్స్ హౌసింగ్ సొసైటీ ఎన్నికల్లో చౌటుప్పల్ రాజీవ్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ ఆర్. మాధవరెడ్డి ఘన విజయాన్ని సాధించారు. నిన్న జరిగిన ఎన్నికల్లో మొత్తం 15 స్థానాలకు గాను 15 స్థానాల్లోనూ భారీ మెజారిటీతో విజయం సాధించి సత్తా చాటారు.సొసైటీ సభ్యుల నుంచి లభించిన విశేష ఆదరణతో అన్ని స్థానాల్లోనూ విజయం సాధించడం పట్ల డాక్టర్ ఆర్. మాధవరెడ్డి అనుచరులు, అభిమానులు హర్షం వ్యక్తం చేశారు. ఈ విజయం ఆయన నాయకత్వంపై సభ్యులకు ఉన్న నమ్మకానికి నిదర్శనమని పేర్కొన్నారు.జూబ్లీహిల్స్ హౌసింగ్ సొసైటీ అభివృద్ధి, సభ్యుల సంక్షేమం, పారదర్శక పాలనకు ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతామని డాక్టర్ ఆర్. మాధవరెడ్డి తెలిపారు. 15కు 15 స్థానాల్లో విజయం సాధించడం తమపై సభ్యులు ఉంచిన బాధ్యతను మరింత పెంచిందని, వారి నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పనిచేస్తామని అన్నారు.ఈ ఘన విజయం చౌటుప్పల్ ప్రాంతానికి కూడా గర్వకారణమని పలువురు అభినందనలు తెలిపారు.

# సెన్సెస్ 2027 శాస్త్రీయంగా నిబద్ధతతో జరగాలి-బీసీ దళపతి డాక్టర్ పరికిపండ్ల అశోక్

**ప్రతి కులానికి ఒక యూనిక్ కోడ్ పెట్టి ఓబిసి కాలంలో చేర్చాలి**

**కులగనన 2027లో జరగబోయే మోసానికి శాస్త్రీయ విశ్లేషణ**

**అప్రమత్తంగా ఉండాలని బీసీ సంఘాలకు సూచన**




**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** కులగనన-2027 శాస్త్రీయంగా నిబద్ధతతో జరగాలని లేనిచో బీసీలకు మరో దశాబ్ద కాలం తీవ్ర అన్యాయం జరిగే అవకాశం ఉందని,ప్రపంచంలో ఏ గ్రూపుకు జరగని అన్యాయం 80 సంవత్సరాల స్వాతంత్ర భారతదేశంలో జరుగుతుందని బీసీ ఉద్యమ నాయకుడు,బీసీల దళపతి డాక్టర్ పరికిపండ్ల అశోక్ పేర్కొన్నారు. సోమవారం నాడు ఓపెన్ కాస్ట్ కాలం క్లోజ్డ్ జస్టిస్- ది ఇంజస్టీ స్ ఇన్ సెన్సెస్ 2027 అనే అంశంపై జరిగిన విలేకరుల సమావేశంలో సెన్సెస్ 2027 లో బీసీలకు జరగబోయే అన్యాయం గురించి శాస్త్రీయంగా విశ్లేషించారు.ఈ సందర్భంగా డాక్టర్ అశోక్ మాట్లాడుతూ...కుల గణనలో ఓబీసీకి ప్రత్యేక స్థానం ఇవ్వాలన్నారు.నెం.10ప్రశ్నను సవరించాలన్నారు,ప్రతి కులానికి ప్రత్యేక కోడ్.. శాస్త్రీయ డ్రాప్‌డౌన్ విధానం అమలు చేయాలి,జాతీయ జనగణనలో కుల గణనను శాస్త్రీయంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని,2027 జనగణనలో కుల గణన చేపట్టాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని,అయితే,రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా 2026 ఆగస్టు 14న విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్‌లోని ప్రశ్న నెం.10లో కేటగిరీని స్పష్టంగా పేర్కొనకపోవడం ఆందోళన కలిగిస్తోందన్నారు.కుల గణనను కేవలం ఓపెన్-ఎండెడ్ విధానంలో నిర్వహిస్తే ఒకే కులం వివిధ పేర్లు,పర్యాయపదాలు, ప్రాంతీయ మాండలికాలు, ఉపకులాల పేర్లతో నమోదు అయ్యే అవకాశం ఉందని, దీనివల్ల తుది డేటాలో గందరగోళం ఏర్పడే ప్రమాదం ఉందని,2011లో అప్పటి కేంద్ర ప్రభుత్వం జరిపిన సెన్సెస్ లో ఇదే జరిగిందని,మరొకసారి ఓబీసీలు అన్యాయం బారిన పడటానికి సిద్ధంగా లేరని హెచ్చరించారు. భవిష్యత్తులో విద్య, ఉద్యోగాలు, రిజర్వేషన్లు, సంక్షేమ పథకాలు,రాజకీయ ప్రాతినిధ్యం,సామాజిక న్యాయ విధానాలకు ఈ డేటా కీలకం కాబట్టి కులాల నమోదు ప్రక్రియ అత్యంత శాస్త్రీయంగా ఉండాలని కోరారు.ప్రశ్న నెం.10ను సవరించి ఎస్సీ, ఎస్టీలతో పాటు ఓబీసీ కేటగిరీని స్పష్టంగా చేర్చాలని బీసీ దళపతి డాక్టర్ పరికిపండ్ల అశోక్ డిమాండ్ చేశారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల వద్ద ఇప్పటికే ఉన్న అధికారిక ఓ బి సి/బి సి,ఎస్ సి, ఎస్ టి,కులాల జాబితాలను సమగ్రంగా రూపొందించి,ప్రతి కులానికి ప్రత్యేక ప్రామాణిక కోడ్ కేటాయించాలని సూచించారు.డిజిటల్ జనగణనలో డ్రాప్‌డౌన్ ఆధారిత కుల కోడింగ్ విధానాన్ని తప్పనిసరి చేయాలని, ప్రాంతీయ పేర్లు,పర్యాయపదాలు ,ఇంటి పేర్లు, ఉపకులాల విషయంలో స్పష్టమైన శాస్త్రీయ మార్గదర్శకాలు రూపొందించాలని ఆయన కోరారు.క్షేత్రస్థాయిలో పనిచేసే ఎన్యూమరేటర్లకు ముందుగానే సమగ్ర సాంకేతిక శిక్షణ అందించాలని విజ్ఞప్తి చేశారు. ఓబీసీ/బీసీలతో పాటు ఓసీ,ఎస్సీ,ఎస్టీ తదితర అన్ని సామాజిక వర్గాల వాస్తవ జనాభాను శాస్త్రీయంగా నమోదు చేసే సమగ్ర జాతీయ కులాల జాబితా రూపొందించాలని కోరారు. జనగణనలో సేకరించే డేటా భవిష్యత్తులో విధానాల రూపకల్పనకు ఉపయోగపడేలా ధృవీకరణ, వాలిడేషన్,శాస్త్రీయ వర్గీకరణకు పటిష్టమైన వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు.కుల గణన అనేది కేవలం జనాభా లెక్కల ప్రక్రియ కాదు...దేశంలోని ప్రతి సామాజిక వర్గం హక్కులు, ప్రాతినిధ్యం,అభివృద్ధి, సామాజిక న్యాయంతో ముడిపడి ఉన్న కీలక అంశం" ,ఒక్కసారి డేటా సేకరణలో లోపాలు జరిగితే వాటి ప్రభావం దశాబ్దాల పాటు కొనసాగుతుందని, అందువల్ల జనగణన ప్రారంభానికి ముందే ప్రశ్నావళి,కులాల జాబితా,కోడింగ్ విధానం,శిక్షణా మార్గదర్శకాలను పునఃపరిశీలించాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.2027 జనగణనలో ఓబీసీలకు స్పష్టమైన గుర్తింపు,ప్రతి కులానికి ఖచ్చితమైన జనాభా లెక్కలు,శాస్త్రీయ డిజిటల్ కోడింగ్ విధానం అమలు చేసి సామాజిక న్యాయానికి బలమైన పునాది వేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డాక్టర్ అశోక్ డిమాండ్ చేశారు.బీసీ బిడ్డలారా ముంచుకొస్తున్న ప్రమాదాన్ని తక్షణమే ఎదుర్కోవాలి,దశాబ్దాల పోరాటంతో సాధించిన కులగనన కార్యక్రమాన్ని బర్బాదు చేయడానికి చూస్తున్న ఆధిపత్య వర్గాల కుట్రలను అందరం కలిసి సమైక్యంగా ఎదుర్కోవాల్సిన సమయం ఆసన్నమైందని,ఈ సమస్యకు సిద్ధంగా ఉన్న పరిష్కారం ప్రశ్నావళికి కులాల జాబితా తో కూడిన డ్రాప్ డౌన్ మెనూ చేర్చడమేనని ఎస్సీ ఎస్టీలను లెక్కించటానికి సెన్సెస్ లో ఇదే పద్ధతిని ఉపయోగించారని, బీహార్&తెలంగాణ రాష్ట్రాల్లో జరిగిన సర్వేలలో ఈ పద్ధతిని అవలంబించారని,అంతేకాక సెన్సెస్ కోసం అటువంటి కులాల జాబితాను ప్రస్తుతం సామాజికంగా విద్యాపరంగా వెనుకబడిన వర్గాల జాబితా& ఆంధ్ర పొలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా డేటా ఆధారంగా సులభంగా తయారు చేయవచ్చునని పేర్కొన్నారు.ఎస్సీ ఎస్టీల రిజర్వేషన్ కై తీసుకోబడిన శాస్త్రీయ నిబద్ధత ప్రక్రియను మాత్రమే ఓబీసీలు న్యాయబద్ధంగా అడుగుతున్నారని,గొంతెమ్మ కోరికలు ఏమి కోరడం లేదని,న్యాయబద్ధమైన చట్టబద్ధమైన హక్కులనే అడుగుతున్నామని, ప్రతి బీసీ నాయకుడు,సంఘాలు అవగాహన పెంచుకొని ప్రజల వద్దకు తీసుకువెళ్లాలని తెలిపారు. గుళ్లపల్లి విద్యాసాగర్,డా॥ మియాపురం శివుడు,మిట్టకోల చంద్రమౌళి,వివిధ బీసీ కుల సంఘాల నాయకులు,మేధావులు పాల్గొన్నారు.

# పిట్ట కొంచెం కూత ఘనం అన్నట్టుగా వివిధ భాషలలో ఉపన్యాసం

**భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ గంధమల్ల ఆనంద్ గౌడ్.**

**తొలి అక్షరం :వలిగొండ ఆగస్టు 31:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని పైల్వాన్ పురం గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో ఐదో తరగతి చదువుతున్న వరుణ్ రజక సామాజిక వర్గానికి చెందిన బాలున్నీ పాఠశాల ఉపాధ్యాయుని శాలువాతో సత్కరించడం జరిగింది. వరుణ్ అనే బాలుడు వివిధ భాషల్లో ఉపన్యాసం, వ్యక్తిగత నైపుణ్యం లో ప్రావీణ్యత కనబడుచుతూ, వివిధ సోషల్ మీడియా మాధ్యమాల్లో యాక్టివ్గా తన యొక్క నైపుణ్యాన్ని ప్రదర్శించడం జరుగుతుంది. అందుకు వారు ఆ బాలుని సన్మానించడం జరిగింది. వారు మాట్లాడుతూ నేటి బాలలు అనేక రంగాలుగా నైపుణ్యం సాధించాలని, అందుగ్గాను భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ నేటి బాలలు రేపటి భావి భారత పౌరులుగా ఉన్నత



శిఖరాలకు ఎదగాలని వారు విద్యార్థుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కేంద్ర ప్రభుత్వం అనేక రంగాలుగా సహకరిస్తుందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని వలిగొండ మండల పార్టీ అధ్యక్షుడు శ్రీ బోళ్ల సుదర్శన్ పర్యవేక్షించారు. వారి వెంట ఓబీసీ మోర్చా రాష్ట్ర కోఆర్డినేషన్ కన్వీనర్ సుర్వి శ్రీనివాస్ గౌడ్ ఓవిసి మోర్చ రాష్ట్ర కార్యవర్గ



సభ్యులు రత్నపురం శ్రీశైలం ఓవిసి మోర్చా జిల్లా అధ్యక్షుడు శ్రీ రామచంద్రం ముదిరాజ్ , కిసాన్ మోర్చా జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి తెల్ఝూరి రాములు యాదవ్ పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యులు వెంకటేశం , జిల్లా నాయకులు బొడిగే ఆనంద్, కనకాల అశోక్ రెడ్డి, మండల పదాధికారులు మందుల నాగరాజు, గంగ దారి దయాకర్, వెంకటేశం, శ్రీనివాస్, వివిధ గ్రామాల కార్యకర్తలు పాల్గొన్నారు..

---

# ప్రధమ వర్ధంతి కార్యక్రమానికి హాజరై చిత్ర పటానికి పూల మాల వేసి శ్రద్ధాంజలి గటించిన నర్సంపేట ఎమ్మెల్యే మాధవరెడ్డి,ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య





**తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 31:** వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు చల్లా పాపి రెడ్డి తల్లి చల్లా లక్ష్మి ప్రధమ వర్ధంతి కార్యక్రమానికి హాజరై చిత్ర పటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించిన నర్సంపేట నియోజకవర్గ శాసన సభ్యులు పెద్దలు దొంతి మాధవరెడ్డి, వరంగల్ ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, పెండం రామన్న, నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి,నెక్కొండ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి బక్కి అశోక్, సోసైటీ చైర్మన్ చల్లా శ్రీపాల్ రెడ్డి మాదటి శ్రీనివాస్, రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు ఇదునూరి సాయికృష్ణ , సోసైటీ డైరెక్టర్ కేవీ సుబ్బారెడ్డి, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, గుంటుపల్లి ప్రభాకర్ రావు, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు గై లక్ష్మణ్ సోషల్ మీడియా కన్వీనర్ రావుల తిరుపతి రెడ్డి, మాజీ విద్యా కమిటీ చైర్మన్ గరికపాటి కృష్ణ రావు యన్ యస్ యూ ఐ అధ్యక్షులు బోడ శ్రీకాంత్,రావుల భాస్కర్ రెడ్డి, ఇండ్ల రవీందర్, వార్డ్ సభ్యులు మెరుగు విజయ్,నేతుల సారంగం బొడ్డుపల్లి యాదగిరి, రెడ్లవాడమాజీ ఎంపీటీసీ రవి బాధవత్ బీమన్నా బానోత్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

---

# చేయూత పెన్షన్ దరఖాస్తుల గడువు సెప్టెంబర్ 15 వరకు పొడిగింపు

**అర్హులైన ప్రతి ఒక్కరూ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి:**

**చౌటుప్పల్ వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్**

**తొలి అక్షరం/చౌటుప్పల్: ఆగస్టు 31:** చేయూత పెన్షన్ దరఖాస్తుల స్వీకరణ గడువును ప్రభుత్వం మరో 15 రోజులు పొడిగించినట్లు చౌటుప్పల్ పురపాలక వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.మంత్రి శ్రీమతి సీతక్క ఆదేశాల మేరకు చేయూత పెన్షన్ దరఖాస్తుల స్వీకరణ గడువును సెప్టెంబర్ 15వ తేదీ వరకు పొడిగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ఆయన పేర్కొన్నారు. హైదరాబాద్లో కొనసాగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియతో పాటు దివ్యాంగుల నుంచి వచ్చిన విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం వెల్లడించిందని తెలిపారు.చౌటుప్పల్ పురపాలక సంఘం పరిధిలో ఇప్పటివరకు చేయూత పెన్షన్కు దరఖాస్తు చేసుకోని అర్హులైన ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని సెప్టెంబర్ 15లోపు దరఖాస్తులు సమర్పించుకోవాలని వైస్ చైర్మన్ గోశిక వినయ్




కుమార్ సూచించారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ సమాచారం చేరేలా అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు సహకరించాలని ఆయన కోరారు.

---

# వైద్య, ఆరోగ్య శిబిరం నివేదిక జడ్పీ హచ్ యస్,యమ్, పి,పి యస్, దీక్షకుంట





**తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 31:** వరంగల్ జిల్లా నెక్కొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పి,హెచ్ సీ) పరిధిలోని దీక్షకుంట జడ్.పి.హెచ్.ఎస్ అండ్ ఎంపీపీ ఎస్ ప్రాథమిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో వైద్య మరియు ఆరోగ్య శిబిరం నిర్వహించడం జరిగింది.ఈ వైద్య మరియు ఆరోగ్య శిబిరంలో వైద్య, ఆరోగ్య శాఖ సిబ్బంది మరియు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న హాస్పిటల్స్ సిబ్బంది, డా. బి. సుమన్ సివిల్ అసిస్టెంట్ సర్జన్హేమమాలిని ప్రధానోపాధ్యాయురాలు, శ్రీ కృష్ణమూర్తి ప్రధానోపాధ్యాయులు, ఇతర ఉపాధ్యాయులు రజిత ఏఎన్ఎం విజయ ఆశ వసంత ఆశసరిత ఆశ శ్రీలక్ష్మి ఆశతిరుపతమ్మ ఆశ మమత ఆశపాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయులు, ఆరోగ్య శాఖ సిబ్బంది సహకారంతో వైద్య, ఆరోగ్య శిబిరం విజయవంతంగా నిర్వహించడం జరిగింది.

---

# షాద్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం

**- క్రీడలతోనే సంపూర్ణ వ్యక్తిత్వ వికాసం**

**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు31:** విద్యార్థుల జీవితంలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని వార్డు కౌన్సిలర్ అన్నారు. జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని షాద్ నగర్ ప్రభుత్వం డిగ్రీ కళాశాలలో క్రీడా విభాగం ఆధ్వర్యంలో సోమవారం క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వివిధ ఇండోర్, అవుట్డోర్ క్రీడా పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వార్డు కౌన్సిలర్ మాట్లాడుతూ.. చదువుతో పాటు క్రీడలకు




కూడా విద్యార్థులు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. క్రీడల ద్వారా శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు




పెంపొందుతాయని తెలిపారు. జట్టుగా పనిచేసే నైపుణ్యం కూడా క్రీడలతోనే అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు.అనంతరం వివిధ క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచి విజయం సాధించిన విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎల్.కమల, ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ సైదా నదీరా బహుమతులు అందజేశారు. విజేతలను అభినందిస్తూ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

---

# నూతన ఎంపీడీవోగా బాధ్యతలు తీసుకున్న ఎండి ఆరిఫ్ హుస్సేన్





**పెద్దవంగర ఆగస్టు 31తొలి అక్షరం:** మండల కేంద్రంలో సోమవారం ఎంపీడీవో వి.సురేష్ పదవి విరమణ కార్యక్రమం జరిగింది. అనంతరం నూతన ఎంపీడీవో గా ఎండి ఆరిఫ్ హుస్సేన్ బాధ్యతలు తీసుకోవడం జరిగింది తొర్రూర్ మండల ఎంపీఓగా విధులు నిర్వహిస్తూ పెద్దవంగర ఎంపీడీవో గా అదనపు బాధ్యతలు స్వీకరించడం జరిగింది.ఎంపీడీవో బాధ్యతలు తీసుకున్న సందర్భంగా వారికి పుష్ప గుచ్ఛం అందించి శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ వాసిరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ జానీ, జూనియర్ అసిస్టెంట్లు సోమన్న సురేందర్ రమేష్, ఈసీ సురేష్ టెక్నికల్ అసిస్టెంట్లు యాకన్న. సుమన్. అకౌంటెంట్ మహేందర్, కార్యదర్శులు మరియు ఫీల్డ్ అసిస్టెంట్లు హరీష్. తదితరులు పాల్గొన్నారు

---

# ఉపాధ్యాయుల సేవలు చిరస్మరణీయం: తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి

**పదవీ విరమణ పొందిన హెచ్ఎం శ్రీశైలంకు ఘన సన్మానం**

**విద్యార్థుల ఉన్నతికి శ్రీశైలం సేవలు అభినందనీయం**

**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు31:** పాపిరెడ్డిగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోప్పునూరి శ్రీశైలం పదవీ విరమణ సందర్భంగా ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ జెడ్పీటీసీ తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి హాజరై శ్రీశైలంను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని అన్నారు. ఉపాధ్యాయుడిగా, ప్రధానోపాధ్యాయుడిగా శ్రీశైలం అందించిన సేవలు అభినందనీయమని, పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల ఉన్నతికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని



పేర్కొన్నారు. పదవీ విరమణ సేవలకు ముగింపు కాదని, జీవితంలో కొత్త అధ్యాయానికి ప్రారంభమని అన్నారు. శ్రీశైలం ఆయురారోగ్యాలతో సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు.సర్పంచ్ శశిరేఖ యాదయ్య, మహిళా అధ్యక్షురాలు రాణి, వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు పాల్గొని శ్రీశైలంకు శుభాకాంక్షలు తెలిపారు.

---

# చేయూత పెన్షన్ దరఖాస్తులకు సెప్టెంబర్ 15 వరకు అవకాశం

- **అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.**
- **చైర్పర్సన్ మోగదాల పావని రమేష్ గౌడ్**



**తొలి అక్షరం/చౌటుప్పల్:ఆగస్టు 31:** చౌటుప్పల్ పురపాలక సంఘం పరిధిలోని పట్టణ ప్రజలందరూ గమనించాలని చైర్పర్సన్ మోగదాల పావని రమేష్ గౌడ్ కోరారు. ప్రభుత్వం చేయూత పెన్షన్ దరఖాస్తుల స్వీకరణ గడువును మరో 15 రోజులు పొడిగిస్తూ సెప్టెంబర్ 15, 2026 వరకు అవకాశం కల్పించినట్లు తెలిపారు.హైదరాబాద్లో కొనసాగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియతో పాటు, దివ్యాంగుల నుంచి వచ్చిన విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకుని, మంత్రి శ్రీమతి సీతక్క ఆదేశాల మేరకు దరఖాస్తుల గడువును ప్రభుత్వం పొడిగించినట్లు పేర్కొన్నారు.కావున చౌటుప్పల్ పురపాలక సంఘం పరిధిలో ఇప్పటివరకు చేయూత పెన్షన్కు దరఖాస్తు చేసుకోని అర్హులైన పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సెప్టెంబర్ 15లోపు తమ దరఖాస్తులను సమర్పించుకోవాలని సూచించారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ సమాచారం చేరేలా సంబంధిత అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు సహకరించాలని చైర్పర్సన్ కోరారు.

# సెప్టెంబర్ 9న 'చలో వరంగల్'ను విజయవంతం చేద్దాం

**• ఎమ్మార్పీఎస్ జాతీయ మహాసభకు భారీగా తరలిరావాలి: బోయ లింగస్వామి మాదిగ**



తొలి అక్షరం/చౌటుప్పల్:ఆగస్టు 31: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు సెప్టెంబర్ 9న వరంగల్ వేదికగా నిర్వహించనున్న ఎమ్మార్పీఎస్ జాతీయ మహాసభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ చౌటుప్పల్, నారాయణపురం మండలాల ఇన్‌చార్జి బోయ లింగస్వామి మాదిగ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వరంగల్‌లో నిర్వహించనున్న జాతీయ మహాసభ ఎమ్మార్పీఎస్ భవిష్యత్ ఉద్యమాలకు దిశానిర్దేశం చేసే వేదికగా నిలుస్తుందని తెలిపారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో భవిష్యత్తులో చేపట్టబోయే ఉద్యమాలు, కార్యాచరణకు ఈ మహాసభలో కీలకమైన మార్గనిర్దేశం జరుగుతుందని పేర్కొన్నారు.యాదాద్రి భువనగిరి జిల్లాలో నూతనంగా ఎన్నికైన ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు, ఎమ్మెస్పీ మండల అధ్యక్షులు, జిల్లా, రాష్ట్ర బాధ్యులు పెద్ద సంఖ్యలో వరంగల్‌కు తరలివచ్చి జాతీయ మహాసభను విజయవంతం చేయాలని బోయ లింగస్వామి మాదిగ విజ్ఞప్తి చేశారు.మాదిగల హక్కులు, సామాజిక న్యాయం కోసం కొనసాగుతున్న ఉద్యమాన్ని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన కోరారు.

# గంగన్నగూడ అభివృద్ధికి సర్పంచ్ విక్రమ్ రెడ్డి ప్రణాళికలు

**- ఆదర్శ గ్రామంగా గంగన్నగూడను తీర్చిదిద్దుతాం: సర్పంచ్ విక్రమ్ రెడ్డి**



తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు31: కొందుర్గు మండలం గంగన్నగూడ గ్రామ పంచాయతీలో గ్రామ సభను సర్పంచ్ విక్రమ్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి కొందుర్గు ఎంపీడీఓతో పాటు మండలంలోని వివిధ శాఖల అధికారులు, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కోసం అమలు చేస్తున్న వివిధ పథకాలను ప్రజలకు చేరవేయాలని సూచించారు. 2047 నాటికి వికసిత్ భారత్ సాధించాలనే లక్ష్యంతో చేపడుతున్న కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకునేలా అధికారులు, ప్రజాప్రతినిధులు కృషి చేయాలని కోరారు. గ్రామంలో అవసరమైన అభివృద్ధి పనులను గుర్తించి, వాటికి అనుగుణంగా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు.సర్పంచ్ విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ గంగన్నగూడ గ్రామ సమగ్ర అభివృద్ధికి అవసరమైన ప్రణాళికలను సిద్ధం చేశామని తెలిపారు. గ్రామ అభివృద్ధి, స్వచ్ఛతకు ప్రాధాన్యత ఇస్తూ ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. గ్రామస్థుల సమిష్టి సహకారంతో గంగన్నగూడను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ మండల అధికారి, వీజూ, విద్యుత్ శాఖ AE, RTO సబ్ ఇన్‌స్పెక్టర్, రెవెన్యూ అధికారులు, వివిధ శాఖల అధికారులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**• షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ • 3వ వార్డులో ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిర్మించిన ఇంటి గృహప్రవేశం • హాజరైన మున్సిపల్ కమిషనర్ సునీత రెడ్డి**



తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు31: షాద్‌నగర్ మున్సిపాలిటీ 3వ వార్డులో ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిర్మించిన బుచ్చయ్యభారతమ్మ నూతన గృహప్రవేశ కార్యక్రమంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాల్గొన్నారు. మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, వైస్ చైర్మన్ అందే మోహన్ ముదిరాజ్‌లతో కలిసి నూతన గృహంలో గృహప్రవేశం నిర్వహించి, లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ పేద, మధ్యతరగతి కుటుంబాల సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. నూతన గృహాలను పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడిన ఆయన, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, మున్సిపల్ కమిషనర్ సునీత రెడ్డి, కౌన్సిలర్ పెంటయ్య, మురళీమోహన్ రాజు నాయక్, కొప్పునూరి ప్రవీణ్ కుమార్, మాజీ కౌన్సిలర్ రాజేందర్ రెడ్డి, శ్రీనివాస్, ముబారక్ అలీ ఖాన్, చందులాల్, కత్తి చంద్రశేఖరప్ప, సీతారాం, తుపాకుల శేఖర్, శ్రీనివాస్ రెడ్డి తదితర నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



# రాహుల్ గాంధీపై పెట్టిన వివక్షపూరిత ఎఫ్ఐఆర్‌ను వెంటనే రద్దు చేయాలి

**ఖర్గే సభా ప్రాంగణాన్ని గంగాజలంతో శుద్ధి చేసిన బీజేపీఆర్ఎస్ఎస్ నాయకులపై ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయాలి: డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ**

తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి: డీసీసీ అధ్యక్షులు ఇనుగాల వెంకట్రామిరెడ్డి ఆదేశాల మేరకు,రాహుల్ గాంధీ పై నమోదైన వివక్షపూరిత ఎఫ్ ఐ ఆర్ ను నిరసిస్తూ హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి హనుమకొండ చౌరస్తా వరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించి,రహదారి నిర్బంధం చేపట్టారు.ఈ సందర్భంగా రాహుల్ గాంధీ పై పెట్టిన ఎఫ్ ఐ ఆర్ ను వెంటనే రద్దు చేయాలని,ఖర్గే సభా ప్రాంగణాన్ని గంగాజలంతో శుద్ధి చేసిన బీజేపీఆర్ఎస్ఎస్‌కు చెందిన వ్యక్తులపై ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామకృష్ణ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ డాక్టర్ రామకృష్ణ పెరుమాండ్ల మాట్లాడుతూ దళితులు,అణగారిన వర్గాలు,సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాడుతున్న కాంగ్రెస్ అగ్రనేత,లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ పై వివక్షపూరితంగా ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయడాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు.దళితులు,బలహీన వర్గాలు,సామాజికంగా వెనుకబడిన ప్రజల హక్కులు,ఆత్మగౌరవం కోసం రాహుల్ గాంధీ బలంగా మాట్లాడుతున్నందుకే ఆయనను రాజకీయ కక్షతో లక్ష్యంగా చేసుకుని వివక్షపూరితంగా ఎఫ్ ఐ ఆర్ నమోదు చేశారని ఆరోపించారు.అదే సమయంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే పాల్గొన్న కార్యక్రమం జరిగిన సభా ప్రాంగణాన్ని బీజేపీఆర్ఎస్ఎస్‌కు చెందిన వ్యక్తులు గంగాజలంతో శుద్ధి చేయడం ద్వారా దళితుల పట్ల తమ కుల వివక్ష భావజాలాన్ని బహిరంగంగా ప్రదర్శించారని అన్నారు.ఈ ఘటనపై ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయాలని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయం నుంచే డిమాండ్ చేస్తున్నప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం తీవ్ర అన్యాయమని పేర్కొన్నారు.ఒకవైపు దళితుల హక్కుల కోసం మాట్లాడిన రాహుల్ గాంధీ పై వెంటనే ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయడం,మరోవైపు దళితుల పట్ల అవమానకరంగా వ్యవహరించిన బీజేపీఆర్ఎస్ఎస్ వ్యక్తులపై ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయకపోవడం చూస్తుంటే పోలీసు వ్యవస్థను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగిస్తున్నారనే అనుమానం ప్రజల్లో కలుగుతోందని అన్నారు.రాహుల్ గాంధీ దళితుల పక్షాన మాట్లాడటం నేరమా? కుల వివక్షకు వ్యతిరేకంగా గళం విప్పడం నేరమా?" అని నాయకులు ప్రశ్నించారు.రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అందించిన సమానత్వం, స్వేచ్ఛ, సామాజిక న్యాయం విలువలను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.మార్క విజయ్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ పై నమోదైన ఎఫ్ ఐ ఆర్ ను తక్షణమే రద్దు చేయాలని,ఖర్గే సభా ప్రాంగణాన్ని గంగాజలంతో శుద్ధి చేసిన బీజేపీఆర్ఎస్ఎస్‌కు చెందిన వ్యక్తులపై వెంటనే ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసి,చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు.దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే చర్యలను కాంగ్రెస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదని డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ స్పష్టం చేశారు.కుల వివక్షకు వ్యతిరేకంగా,రాజ్యాంగ పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని అన్నారు.సామాజిక న్యాయం కోసం రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటానికి కాంగ్రెస్ పార్టీ సంపూర్ణంగా అండగా ఉంటుందని,దళితులు,బహుజనులు,అణగారిన వర్గాల హక్కుల పరిరక్షణ కోసం చివరి వరకు పోరాడుతామని తెలిపారు.ఈ నిరసన కార్యక్రమంలో డీసీసీ మీడియా కమిటీ చైర్మన్ మార్క విజయ్,లీగల్ సెల్ చైర్మన్ రాజకుమార్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు లక్ష్మారెడ్డి,కూరు వెంకటేశ్,ఐఎన్‌టీయూసీ అధ్యక్షులు కొంకరి హరీబాబు, డి సి సి కార్యవర్గ సభ్యులు మామిండ్ల సురేష్,డివిజన్ అధ్యక్షులు భీమ వినయ్,మాజీ కార్పొరేటర్ నాగరాజు,సీనియర్ నాయకులు రహీమున్నీసా తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.












# ఉపాధ్యాయుల సేవలు సమాజ నిర్మాణానికి బాటలు వేస్తాయి

**- శ్రీశైలం సేవలు విద్యార్థుల భవిష్యత్‌కు స్ఫూర్తిదాయకం: ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్‌రెడ్డి**

తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు31: సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమైనదని ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్‌రెడ్డి అన్నారు. షాద్‌నగర్ పట్టణంలోని కేకేఆర్ ఫంక్షన్‌హాల్‌లో పాపిరెడ్డిగూడ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొప్పునూరి శ్రీశైలం పదవీ విరమణ సందర్భంగా నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీశైలం విద్యారంగానికి, విద్యార్థుల అభ్యున్నతికి అందించిన సుదీర్ఘ సేవలను నవీన్‌రెడ్డి కొనియాడారు. అనంతరం శ్రీశైలంను శాలువాతో ఘనంగా సత్కరించి, ఆయన శేష జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో సాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్, కౌన్సిలర్ బీఎస్ సుధీర్, మాజీ సర్పంచ్ తాండ్ర విష్ణువర్ధన్‌రెడ్డి, తోటి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ఆంజనేయ స్వామి, పోచమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలపై ఉండాలి

**బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్**

**రాంనగర్ కాలనీలో ఘనంగా శ్రీ ఆంజనేయ స్వామి, పోచమ్మ తల్లి మహోత్సవం**



తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు31: షాద్‌నగర్ పట్టణంలోని రాంనగర్ కాలనీలో శ్రీ ఆంజనేయ స్వామి, పోచమ్మ తల్లి ధ్వజారోహణ మరియు బొడ్రాయి ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్ పాల్గొని స్వామివారిని, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి మరియు ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తన వంతు సహకారంగా రూ.50,000 విరాళాన్ని రవీందర్ యాదవ్ అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, రాంనగర్ కాలనీపై శ్రీ ఆంజనేయ స్వామి, పోచమ్మ తల్లి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన ఆలయ కమిటీ సభ్యులు, నిర్వాహకులు, కాలనీ ప్రజలను అభినందించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు వాణి పాండురంగారెడ్డి, వసంత శ్రీనివాస్, శారద శేఖర్, మహమ్మద్ ఎజాజ్ (అడ్డు), ఎస్పీ శివ, సర్పంచ్ వేణుగోపాల్, మాజీ కౌన్సిలర్లు శ్రీనివాస్ గౌడ్, వెంకట్రాం రెడ్డి, కానుగు అంతయ్య, నందకిషోర్, జూపల్లి శంకర్, చిన్న యాదగిరి, నాయకులు నక్కల వెంకటేష్ గౌడ్, రవి యాదవ్, శ్రీపాల్ రెడ్డి, బాలాజీ, ఆనంద్, బాలు యాదవ్, సంతోష్, భువనేశ్వర్ రెడ్డి, ప్రేమ్ కుమార్ గౌడ్, శివ, రాము నాయక్, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, కాలనీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సీతారామపురంలో నెరవేరిన దశాబ్దాల కల.. శోభాయమానంగా ముత్యాలమ్మ ఆలయ భూమిపూజ

**తరతరాల కలను సాకారం చేస్తూ నూతన దేవాలయ నిర్మాణానికి శ్రీకారం**

**వేద మంత్రోచ్ఛారణలు, శాస్త్రోక్త పూజల నడుమశోభతో పులకరించిన గ్రామం**

**అమ్మవారి ఆశీస్సులతో ఊరంతా ఏకమై చేపడుతున్న పవిత్ర యజ్ఞం: సర్పంచ్ భాస్కర్**





**తొలి అక్షరం/నెల్లికుదురు ఆగస్టు 31:** ఆధ్యాత్మికత, భక్తిభావం ఉప్పొంగే వేళ.. తరతరాలుగా గ్రామాన్ని, గ్రామ ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటున్న ఆ తల్లికి దివ్యమైన నిలయాన్ని నిర్మించుకోవాలనే సీతారామపురం ప్రజల దశాబ్దాల కల నెరవేరే శుభ సమయం ఆసన్నమైంది. మహబూబాబాద్ జిల్లా, నెల్లికుదురు మండలం సీతారామపురం గ్రామంలో శ్రీ ముత్యాలమ్మ తల్లి నూతన ఆలయ నిర్మాణానికి సోమవారం అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక వాతావరణంలో భూమిపూజ కార్యక్రమం జరిగింది. ప్రముఖ వేద పండితులు తిరుణహరి కృష్ణమాచార్యుల ఆధ్వర్యంలో, శ్రావ్యమైన మంత్రోచ్ఛరణల మధ్య, శాస్త్రోక్తంగా ఈ పూజాధికాలను నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ధారావతు భాస్కర్ – సుజాత దంపతులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు మరియు ఊరి ప్రజలందరూ ఒకటై ముత్యాలమ్మ తల్లికి దివ్య క్షేత్రాన్ని నిర్మించే పవిత్ర సంకల్పంలో పాలుపంచుకున్నారు. వాస్తు పండితుల సూచనల మేరకు ప్రధాన ఆలయంతో పాటు ప్రాకారం (ప్రహరీ) నిర్మాణానికి కూడా శాస్త్రోక్తంగా ముగ్గు పోసి పనులకు శ్రీకారం చుట్టారు. పూర్వం నుంచి చిన్న రాళ్ల గుడిలోనే కొలువుదీరి, భక్తుల కొంగుబంగారమై విరాజిల్లుతున్న అమ్మవారికి ఒక గొప్ప ఆలయాన్ని నిర్మించుకోవాలనేది ఈ ఊరి ప్రజల ఎన్నో సంవత్సరాల నిరీక్షణ. బోనాల పండుగ వస్తే చాలు, వందలాదిగా తరలివచ్చే భక్తులకు కనీస సౌకర్యాలు లేక, వర్షం వచ్చినా, ఎండ కాచినా అపారమైన ఇబ్బందులు పడేవారు. ఆ కష్టాలను కళ్లారా చూసిన ఊరి పెద్దలు, ప్రజలందరూ ఏకతాటిపైకి వచ్చి, స్వచ్ఛంద సహకారంతో ఊరంతా మెచ్చేలా ప్రశాంతతను పంచే మహోన్నత దేవాలయాన్ని నిర్మించాలని గట్టిగా నిర్ణయించుకున్నారు. గుండెలను హత్తుకునేలా సర్పంచ్ గ్రామ సర్పంచ్ ధారావతు భాస్కర్ మాట్లాడుతూ అత్యంత భావోద్వేగానికి లోనయ్యారు. "ఆలయం అంటే కేవలం రాళ్లు, రప్పలతో కట్టే భవనం కాదు.. అది మన ఊరి ఆత్మ, మన గుండె చప్పుడు! తరతరాలుగా శ్రీ ముత్యాలమ్మ తల్లి మనల్ని కంటికి రెప్పలా కాపాడుకుంటూ వస్తోంది. ఇప్పటివరకు అమ్మవారు చిన్న రాళ్ల గుడిలోనే ఉంటూ మనందరికీ నీడనిచ్చింది. ప్రతి ఏటా బోనాల సమయంలో మన అక్కచెల్లెళ్లు, భక్తులు పడే అవస్థలు చూస్తుంటే గుండె తరుక్కుపోయేది. మనకు నీడనిచ్చే తల్లికే సరైన నీడ లేకపోవడం మన మనస్సును ఎంతో కాలంగా కలచివేస్తోంది.

ఈ రోజుతో ఆ నిరీక్షణకు తెరపడింది. ఊరి నిండా భక్తి ఉప్పొంగుతోంది, ప్రతీ ఒక్కరూ ఈ నిర్మాణాన్ని తమ ఇంటి పనిగా భావిస్తున్నారు. అమ్మవారికి అత్యంత దివ్యమైన ఆలయాన్ని నిర్మించి, మన భక్తిని చాటుకుందాం. గుడి పూర్తయితే మన ఊరికి ఒక కొత్త వెలుగు వస్తుంది, ప్రశాంతత చేకూరుతుంది. భక్తులందరి సహకారంతో ఈ నిర్మాణాన్ని అతి త్వరలోనే పూర్తి చేసి, అమ్మవారి కృపకు పాత్రులమవుదాం" అని ఆయన అన్న మాటలు భక్తుల గుండెలను హత్తుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, వివిధ కుల సంఘాల నాయకులు, గ్రామ పెద్దలు మరియు మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించి ముత్యాలమ్మ తల్లి దివ్య ఆశీస్సులు అందుకున్నారు. సీతారామపురం వీధులన్నీ అమ్మవారి నామస్మరణతో, భక్తి పారవశ్యంతో మారుమోగిపోయాయి.

# కేసముద్రం అభివృద్ధికి భారీగా నిధులు.. పనులకు శ్రీకారం

**రూ.9.71 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు భూమిపూజ, ప్రారంభోత్సవాలు**

**మున్సిపల్ భవనం, సబ్‌స్టేషన్, రెవెన్యూ కార్యాలయం.. రైతులకు పట్టా పాస్‌పుస్తకాల పంపిణీ**







**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ ఆగస్టు 31:** కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో ఒకే వేదికగా పలు అభివృద్ధి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఎంపీడీఓ కార్యాలయ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి గౌరవ శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, గౌరవ శ్రీ వేం నరేందర్ రెడ్డి, మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్, మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ ముఖ్య అతిథులుగా హాజరై అభివృద్ధి పనులకు భూమిపూజ, శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కేసముద్రం మున్సిపాలిటీ నూతన భవన నిర్మాణానికి రూ. 6 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పనులకు ముఖ్య అతిథులు భూమిపూజ చేశారు. రూ. 1.46 కోట్ల వ్యయంతో నిర్మించిన 33/11 కేవీ నూతన విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ప్రారంభించారు. అలాగే ఇనుగుర్తి రెవెన్యూ కార్యాలయ భవన నిర్మాణానికి రూ. 2.25 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పనులకు భూమిపూజ చేశారు. కేసముద్రం మండలం నారాయణపురం గ్రామ రైతుల చిరకాల స్వప్నమైన రైతుల భూములకు పట్టా పాస్‌పుస్తకాల పంపిణీ కార్యక్రమం కూడా నిర్వహించారు. రైతులకు పట్టా పాస్‌పుస్తకాలు అందజేయడంతో ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న వారి ఆకాంక్ష నెరవేరింది. రైతుల భూ హక్కులకు భరోసా కల్పించే దిశగా ఈ కార్యక్రమం కీలకమని నాయకులు పేర్కొన్నారు. పెద్ద ఎత్తున జరిగిన ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. కేసముద్రం ప్రాంత అభివృద్ధికి ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తూ అవసరమైన నిధులు తీసుకువస్తున్నారని నాయకులు తెలిపారు. మున్సిపాలిటీకి సొంత భవనం, మెరుగైన విద్యుత్ సౌకర్యాలు, రెవెన్యూ సేవలకు కొత్త కార్యాలయం అందుబాటులోకి రావడంతో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందనున్నాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్, రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించారు. కేసముద్రం ప్రాంత అభివృద్ధికి సహకరిస్తూ పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయడంపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కృషి చేసిన అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పోలీస్ సిబ్బందికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రతి ఒక్కరి సహకారంతోనే కార్యక్రమం ఇంత ఘనంగా విజయవంతమైందని అన్నారు. కేసముద్రం మండల అభివృద్ధి కోసం భవిష్యత్తులోనూ ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని కార్యక్రమాలు చేపట్టి, ప్రజలకు అందుబాటులో ఉండేలా కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు నిరంతరం కృషి చేస్తారని తెలిపారు.

# కేసముద్రంలో 'సురేఖ'కు ప్రొటోకాల్ షాక్!

**ఫ్లెక్సీల నుంచి ఫొటో గాయబ్...**

**కాంగ్రెస్‌లో ముమ్మర రాజకీయ కల్లోలం**

**వేం నరేందర్ రెడ్డి సొంత గడ్డపై**

**ఉమ్మడి జిల్లా మంత్రికే దక్కని స్థానం**

**కార్యక్రమానికి హాజరైన మంత్రులు పొంగులేటి, సీతక్క**

**బిఆర్ఎస్ ఎంపీ వద్దిరాజు, ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లికి పీఠం...**

**సురేఖకే నూకలు చెల్లాయా?**

**క్యాబినెట్ నుంచి కొండ సురేఖ అవుట్?**

**విస్తరణ వేళ 'ముందస్తు స్కెచ్'!**




**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ ఆగస్టు 31:** ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ రాజకీయం ఒక్కసారిగా భగ్గుమంది. అధికార పక్షంలో ఆధిపత్య పోరు ఏ స్థాయికి చేరిందో చెప్పడానికి మహబూబాబాద్ జిల్లా కేసముద్రం వేదికగా జరిగిన ప్రభుత్వ కార్యక్రమమే ప్రత్యక్ష నిదర్శనంగా నిలిచింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అత్యంత ఆప్తుడు, రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి సొంత మండలమైన కేసముద్రంలో నిర్వహించిన అభివృద్ధి కార్యక్రమాల సందర్భంగా ఏర్పాటు చేసిన అధికారిక ఫ్లెక్సీల నుంచి ఉమ్మడి జిల్లా మంత్రి కొండ సురేఖ ఫొటోను పూర్తిగా మాయం చేయడం కాంగ్రెస్ వర్గాల్లో పెను సంచలనం సృష్టిస్తోంది. **విపక్షానికి పెద్దపీట... సొంత మంత్రికే చెల్లుచీటీ!** కేసముద్రం మండల కేంద్రంలో జరిగిన అభివృద్ధి పథకాల ప్రారంభోత్సవాల్లో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్కలతో పాటు ఎంపీ వేం నరేందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని హడావుడి చేశారు. అయితే, ఈ సందర్భంగా ప్రొటోకాల్ పేరిట ఏర్పాటు చేసిన ప్రభుత్వ డిజిటల్ బోర్డులపై ప్రతిపక్ష భారస (దీ=హా)కు చెందిన ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావుల చిత్రాలను అత్యంత ప్రాధాన్యతతో ముద్రించారు. విపక్ష నాయకులకు నిబంధనల ప్రకారం స్థానమిచ్చిన అధికారులు, స్థానిక ఉమ్మడి జిల్లా క్యాబినెట్ మంత్రి కొండ సురేఖ ఫొటోను మాత్రం కనీసం కనిపించకుండా సైడ్ చేయడమే ఇక్కడ హాట్ టాపిక్‌గా మారింది. **పదవి ఊడటం ఖాయమేనా?** అధిష్టానం వద్ద పట్టున్న వేం నరేందర్ రెడ్డి సొంత గడ్డపై, ఇద్దరు సహచర మంత్రుల సమక్షంలోనే ఈ తరహా పరాభవం జరగడం వెనుక పెద్ద వ్యూహమే ఉందనే చర్చ ఊపందుకుంది. త్వరలోనే జరగబోయే రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో సురేఖకు స్థానం దక్కదని, ఆమెను క్యాబినెట్ నుంచి తప్పించడం ఖాయమనే సంకేతాలను స్పష్టంగా పంపేందుకే ఈ 'ఫ్లెక్సీ స్కెచ్' వేశారన్న వార్తలు జోరందుకున్నాయి. పార్టీ పెద్దల నుంచి వచ్చిన అంతర్గత ఆదేశాల మేరకే అధికారులు ఉద్దేశపూర్వకంగా ఈ పన్నుగడకు పాల్పడ్డారా లేదా స్థానిక రాజకీయం పనిచేసిందా అనే కోణంలో గాంధీ భవన్ వర్గాల్లో తీవ్ర ఊహాగానాలు చెలరేగుతున్నాయి.



# కిరణ్ అబ్బవరం మూవీ హతః




యంగ్ హీరో కిరణ్ అబ్బవరం నటుడిగానే కాకుండా నిర్మాతగానూ తనదైన ముద్ర వేయడానికి ప్రయత్నిస్తున్నారు. ఇటీవల దాదాపు 50 మంది కొత్తవాళ్లతో తెరకెక్కిన విలేజ్ డ్రామా 'తిమ్మరాజుపల్లి టీవీ' తో నిర్మాణ రంగంలోకి అడుగుపెట్టిన కిరణ్.. ఇప్పుడు తన బ్యానర్ నుంచి రెండో ప్రాజెక్ట్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి సిద్ధమయ్యారు. ఈ కొత్త సినిమాకు 'హతః' అనే ఆసక్తికరమైన టైటిల్‌ను ఖరారు చేస్తూ టైటిల్ అనౌన్స్‌మెంట్ గ్లింప్స్‌ను విడుదల చేశారు.'హతః' టైటిల్ అనౌన్స్‌మెంట్ గ్లింప్స్‌ను మేకర్స్ చాలా విభిన్నంగా రూపొందించారు. వీడియో ప్రారంభంలో ఒక చీకటి వాతావరణం కనిపించగా.. ఆ తర్వాత కెమెరా ఒక డార్క్ బాక్స్ వైపు జూమ్ అవుతుంది. ఆ బాక్స్‌లో ఒక పిల్లి కనిపిస్తుంది. చివర్లో 'హతః' అనే టైటిల్‌ను రివీల్ చేశారు. అయితే అసలు ట్విస్ట్ అక్కడే ఉంది. ఈజ్ ద క్యాట్ అలైవ్ ఆర్... అంటూ మేకర్స్ ఇచ్చిన క్యాప్షన్ సినిమాపై మరింత క్యూరియాసిటీని పెంచింది. పిల్లి బతికే ఉందా? లేదా? అనే ప్రశ్నతోనే ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తించే ప్రయత్నం చేశారు. సినిమా కథ, జానర్, పాత్రలు వంటి విషయాలను ప్రస్తుతానికి పూర్తిగా రహస్యంగా ఉంచారు. 'హతః' గురించి మేకర్స్ చెబుతున్న మరో ఆసక్తికరమైన విషయం ఏమిటంటే.. ఇప్పటివరకు ప్రేక్షకులు చూడని తరహా కథతో ఈ సినిమా రూపొందుతోందట. సాధారణ కమర్షియల్ సినిమాలకు భిన్నంగా, కొత్త జానర్‌లో ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని అందించే ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తోంది. టైటిల్‌తో పాటు గ్లింప్స్, క్యాప్షన్‌లోనూ మిస్టరీని కొనసాగించడంతో అసలు సినిమా ఏ జానర్‌కు చెందింది? కథ ఏంటి? అనే ప్రశ్నలు మొదలయ్యాయి. ముఖ్యంగా ఒక్క పిల్లిని ప్రధానంగా చూపిస్తూ టైటిల్‌ను ప్రకటించడం ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చకు దారితీస్తోంది. 'తిమ్మరాజుపల్లి టీవీ' తర్వాత కిరణ్ అబ్బవరం నిర్మాణంలో వస్తున్న రెండో ప్రాజెక్ట్ ఇది. కిరణ్ అబ్బవరం, పౌర్ణమి ఎంటర్‌టైన్‌మెంట్స్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సినిమాకు అనుష్ గోరాక్ రచన, దర్శకత్వంతో పాటు సినిమాటోగ్రఫీ బాధ్యతలు కూడా నిర్వహిస్తున్నారు. ఈ చిత్రంలో కుష్లు మద్దాల, రెహ్మాన్, నమ్రిత ఎంవీ, తనూజ పుట్టస్వామి తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. జెసిన్ జార్జ్ సంగీతం అందిస్తుండగా, అఖిల్ చక్రవర్తి ఎడిటింగ్ బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం 'హతః' చిత్రానికి సంబంధించిన షూటింగ్, కథ, పాత్రలు, విడుదల తేదీ వంటి వివరాలను మేకర్స్ సస్పెన్స్‌లోనే ఉంచారు. టైటిల్ అనౌన్స్‌మెంట్ గ్లింప్స్‌తోనే సినిమాపై ఆసక్తిని పెంచిన చిత్రబృందం.. త్వరలోనే మరిన్ని అప్డేట్స్ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది.

# క్యాన్సర్ పుకార్లను తోసిపుచ్చిన నటి ప్రేమ

## సరైన జోడీ కుదిరితే రెండో పెళ్లికి ఓకే





దక్షిణాది సినీ పరిశ్రమలో ఒకప్పుడు స్టార్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగిన సీనియర్ నటి ప్రేమ.. తన వ్యక్తిగత జీవితంపై వచ్చిన పలు రూమర్లకు తాజాగా చెక్ పెట్టారు. ముఖ్యంగా తనకు క్యాన్సర్ వచ్చిందంటూ గతంలో జరిగిన ప్రచారంలో ఏమాత్రం నిజం లేదని స్పష్టం చేశారు. అదే సమయంలో తన రెండో వివాహంపై వస్తున్న వార్తలపైనా ఆమె ఆసక్తికరంగా స్పందించారు. జీవితాంతం తనకు తోడుగా ఉండే సరైన వ్యక్తి దొరికితే వయసుతో సంబంధం లేకుండా పెళ్లి చేసుకోవడానికి సిద్ధమేనని ఆమె పేర్కొన్నారు. కాగా, తెలుగు, కన్నడ చిత్ర పరిశ్రమల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ప్రేమ.. వెంకటేష్ సరసన నటించిన 'ధర్మచక్రం', కోడి రామకృష్ణ దర్శకత్వంలో తెరకెక్కిన 'దేవి' వంటి సినిమాల తో తెలుగు ప్రేక్షకులకు ఎంతో దగ్గరయ్యారు. గతంలో తనకు క్యాన్సర్ సోకిందంటూ కొన్ని వార్తలు ప్రచారంలోకి రావడంపై ప్రేమ తీవ్రంగా స్పందించారు. తాను న్యూజిలాండ్‌కు స్నేహితురాలిని కలవడానికి వెళ్లిన సమయంలో ఈ పుకార్లు వ్యాపించాయని తెలిపారు. క్యాన్సర్‌తో పోరాడి విజయం సాధించిన సోనాలి బింద్రే, మమతా మోహన్‌దాస్, గౌతమి వంటి నటీమణులను ఆమె గుర్తుచేసుకున్నారు. అయితే తనకు మాత్రం అలాంటి అనారోగ్య సమస్య ఏదీ లేదని స్పష్టం చేశారు. దేవుడి దయతో తాను సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నానని తెలిపారు. తన గురించి ఇలాంటి తప్పుడు వార్తలు రావడం బాధ కలిగించిందని చెప్పిన ప్రేమ.. ఆ సమయంలో తల్లిదండ్రుల అండ తనకు ఎంతో మానసిక బలాన్ని ఇచ్చిందని వెల్లడించారు. ప్రేమ వ్యక్తిగత జీవితంలో 2006లో వ్యాపారవేత్త జీవన్ అప్పాచ్చును వివాహం చేసుకున్నారు. అయితే కుటుంబ విభేదాల కారణంగా 2016లో వీరిద్దరూ చట్టబద్ధంగా విడాకులు తీసుకున్నారు. అప్పటి నుంచి ప్రేమ ఒంటరిగా ఉంటున్నారు. ఇటీవల ఆమె రెండో పెళ్లి చేసుకోబోతు న్నారంటూ వార్తలు రావడంతో ఈ అంశంపై కూడా ఆమె స్పందించారు. పెళ్లి అనేది పూర్తిగా తన వ్యక్తిగత నిర్ణయమని స్పష్టం చేశారు.

# 200 కోట్ల వైపు ఇరుముడి దూకుడు

## ఇరుముడి కట్టు వీడగియో సాంగ్ విడుదల చేసిన మేకర్స్

మాస్ మహారాజా రవితేజకు మరో బ్లాక్‌బస్టర్ హిట్ దక్కింది. దర్శకుడు శివ నిర్వాణ తెరకెక్కించిన 'ఇరుముడి' సినిమా బాక్సాఫీస్ వద్ద అంచనాలకు మించి దూసుకెళ్తోంది. విడుదలైనప్పటి నుంచి ప్రేక్షకుల నుంచి వస్తున్న అద్భుతమైన స్పందనతో ఈ సినిమా వరల్డ్‌వైడ్‌గా ఇప్పటికే రూ.150 కోట్ల గ్రాస్ మార్క్‌ను దాటింది. ప్రస్తుతం అదే జోరును కొనసాగిస్తూ మరో భారీ మైలురాయిని అందుకునే దిశగా పరుగులు పెడుతోంది. 'ఇరుముడి' సినిమాకు ప్రేక్షకుల్లో ఉన్న క్రేజ్‌కు తాజా టికెట్ సేల్స్‌నే నిదర్శనంగా చెప్పొచ్చు. ప్రముఖ ఆన్‌లైన్ టికెటింగ్ ప్లాట్‌ఫామ్స్ బుక్‌మైషో, డిస్ట్రిక్ట్ ద్వారా ఇప్పటివరకు ఈ సినిమా 70 లక్షలకు పైగా టికెట్లు అమ్ముడైనట్లు సమాచారం. ఒక ప్రాంతీయ సినిమా ఈ స్థాయిలో టికెట్లను విక్రయించడం అరుదైన విషయంగా ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. 'ఇరుముడి' ఇప్పుడు రూ.200 కోట్ల వరల్డ్‌వైడ్ గ్రాస్ దిశగా అడుగులు వేస్తోంది. ఇకపోతే రవితేజ మాస్ ఇమేజ్‌కు తగ్గ కమర్షియల్ అంశాలతో పాటు కథకు, భావోద్వేగాలకు ప్రాధాన్యత ఇవ్వడం 'ఇరుముడి' విజయానికి ప్రధాన కారణాల్లో ఒకటిగా చెబుతున్నారు. దర్శకుడు శివ నిర్వాణ తనదైన శైలిలో కథను తెరకెక్కించడంతో ప్రేక్షకులు సినిమాతో కనెక్ట్ అవుతున్నారని చిత్ర బృందం భావిస్తోంది. రవితేజ తన పాత్రలో మాస్ ఎనర్జీతో పాటు భావోద్వేగాలను కూడా బలంగా పండించారని అభిమానులు ప్రశంసిస్తున్నారు. సినిమాలోని కీలక సన్నివేశాలు ప్రేక్షకులను కదిలి స్తున్నాయని, ముఖ్యంగా క్లైమాక్స్ ఎమోషనల్ సీన్స్‌కు థియేటర్లలో మంచి స్పందన వస్తుంది. అయ్యప్ప స్వామి భక్తి, తండ్రీకూతుళ్ల మధ్య ఉండే ఆత్మీయ అనుబంధాన్ని ప్రధానంగా తీసుకుని ఈ సినిమాను రూపొందించారు. ఇక ఇదిలా ఉంటే తాజాగా ఈ సినిమా నుంచి అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న కీలకమైన 'ఇరుముడి కట్టు' వీడియో సాంగ్‌ని మేకర్స్ ఘనంగా విడుదల చేశారు. 'కట్టు కట్టు ఇరుముడి కట్టు' అంటూ సాగే ఈ గీతం విడుదలైన వెంటనే యూట్యూబ్‌తో పాటు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. సంగీత దర్శకుడు జి.వి. ప్రకాష్ కుమార్ ఈ పాటకు అందించిన ట్యూన్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. హై-వోల్టేజ్ భక్తి సంగీతం, అయ్యప్ప మాలధారుల నృత్యాలు, 'స్వామియే శరణమయ్యప్ప' అనే నామస్మరణతో సాగుతున్న ఈ గీతం శ్రోతలను ఆకట్టుకుంటోంది. పాటను వింటున్న సమయంలోనే భక్తిభావం కలిగేలా మ్యూజిక్‌ను కంపోజ్ చేసిన తీరు ప్రశంసలు అందుకుంటోంది. ముఖ్యంగా మాలధారుల డ్యాన్స్ మూమెంట్స్, ఎనర్జిటిక్ బీట్స్ పాటకు మరింత జోష్‌ను తీసుకొచ్చాయి. సోషల్ మీడియాలో ఈ పాటకు సంబంధించిన వీడియోలు, రీల్స్ వైరల్ అవుతున్నాయి. 'ఇరుముడి'లో ఈ పాటతో పాటు 'విల్లాలి వీరుడు', 'మల్లెపూల పల్లకి' వంటి భక్తి గీతాలు కూడా ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.






# షూటింగ్ సెట్‌లోకి అడుగుపెట్టిన రష్మిక

షూటింగ్‌లో గాయపడిన నటి రష్మిక కోలుకున్నారు. తిరిగి సెట్స్‌లోకి అడుగుపెట్టారు. ఈ సందర్భంగా ఇంట్లో విశ్రాంతి తీసుకున్న రోజులను గుర్తుచేసుకుంటూ ఓ పోస్ట్ పెట్టారు. 'తిరిగి షూట్‌కు వెళ్తున్నా. కానీ, ఈ క్షణాలను మాత్రం కచ్చితంగా మిస్ అవుతాను' అంటూ వరలక్ష్మి వ్రతం చేస్తోన్న ఫొటోలతో పాటు.. ఇంట్లో తాను ఆడుకున్న పజిల్ చిత్రాలను షేర్ చేశారు. ఎట్టకేలకు రష్మిక తిరిగి సెట్‌లోకి వెళ్లడంతో అభిమానులు ఆనందం వ్యక్తం చేశారు. ఆమెకు జాగ్రత్తలు చెబుతూ.. 'క్వీన్ ఈజ్ బ్యాక్' అంటూ నెట్టింట కామెంట్స్ చేస్తున్నారు. 'మైసా' చిత్రీకరణ సమయంలో రష్మిక గాయపడ్డారు. షూటింగ్‌లో భాగంగా ఓ పాటకు డ్యాన్స్ చేస్తుండగా తుంటి భాగంలో బలమైన గాయమైంది. ఆరు వారాలపాటు విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు సూచించారు. దీంతో రష్మిక ఇంట్లో ఉండి తరచూ తన హెల్త్ అప్‌డేట్‌లతో పాటు, తాను చేస్తోన్న పనులను అభిమానులతో పంచుకుంటూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉన్నారు.

---------




# రోమాంచకం ట్రైలర్ కు అదిరిపోయే రెస్పాన్స్

'యానిమల్', 'అర్జున్ రెడ్డి' వంటి ఇంటెన్స్, వయొలెంట్ చిత్రాలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిన దర్శకుడు సందీప్ రెడ్డి వంగా సమర్పణలో, ఆయన సొంత నిర్మాణ సంస్థ భద్రకాళి పిక్చర్స్ నుంచి ఓ యూత్‌ఫుల్ రొమాంటిక్ కామెడీ వస్తుండటం అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఇందులో యువ నటుడు సుమంత్ ప్రభాస్ హీరోగా నటిస్తున్నాడు. ఈ నేపథ్యంలో, 'రోమాంచకం' మూవీ ట్రైలర్ ఇటీవలే విడుదలైంది. ఊహించినట్టుగానే, ఈ ట్రైలర్‌కు ప్రేక్షకులు, నెటిజన్ల నుంచి అద్భుతమైన స్పందన లభిస్తోంది. సందీప్ వంగా బ్రాండ్‌కు పూర్తి భిన్నంగా, ఆహ్లాదకరమైన వినోదంతో ట్రైలర్ ఉండటంతో సినిమాపై పాజిటివ్ బజ్ క్రియేట్ అయింది.
'మేమ్ ఫేమస్' చిత్రంతో యువతలో మంచి గుర్తింపు తెచ్చుకున్న సుమంత్ ప్రభాస్ సరసన అనంతిక సనిల్‌కుమార్ హీరోయిన్‌గా నటిస్తోంది. వేణుగోపాల్ రెడ్డి ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయమవుతున్నారు. ట్రైలర్ చూస్తుంటే ఇదొక కలర్‌ఫుల్, ఎనర్జిటిక్ రొమాంటిక్ కామెడీ అని స్పష్టమవుతోంది. డేటింగ్ యాప్ స్టార్టప్ నడిపే హీరో, తన వ్యాపారం కోసం చేసే పరిశోధనలో భాగంగా చెన్నైకి చెందిన హీరోయిన్‌తో ప్రేమలో పడతాడు. ఆ తర్వాత అతని స్నేహితుల గ్యాంగ్‌తో కలిసి చేసే పనులు కొన్ని అనూహ్య సంఘటనలకు దారితీస్తాయి. ఈ క్రమంలో వచ్చే కామెడీ, సంఘర్షణలు ఆసక్తికరంగా ఉన్నాయి.
"రాస్తే రామాయణం... తీస్తే రోమాంచకం" అంటూ హీరో చెప్పే డైలాగ్ ట్రైలర్‌కే హైలైట్‌గా నిలిచింది. నిర్మాణ విలువలు ఉన్నతంగా ఉండటంతో పాటు, నేపథ్య సంగీతం కూడా చాలా క్యాచీగా ఆకట్టుకుంటోంది. హింసకు తావు లేకుండా, యువతతో పాటు కుటుంబ ప్రేక్షకులను కూడా అలరించేలా ఒక క్లీన్ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రాన్ని తీర్చిదిద్దినట్లు తెలుస్తోంది. మొత్తం మీద, ట్రైలర్ సినిమాపై అంచనాలను పెంచడంలో పూర్తిగా సక్సెస్ అయింది. ఈ చిత్రం 2026 సెప్టెంబర్ 3న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.

# శ్రీవిష్ణు కొత్త మూవీ ప్రారంభం

వైవిధ్యమైన కథలు, వినోదాత్మక చిత్రాలతో ప్రేక్షకులను అలరించే కథానాయకుడు శ్రీవిష్ణు. ఇప్పుడాయన మరో ఆసక్తికరమైన కథను ప్రేక్షకులకు అందించేందుకు సిద్ధమయ్యారు. సన్నీ సంజయ్ దర్శకత్వంలో శ్రీవిష్ణు నటిస్తున్న కొత్త సినిమా ప్రకటన వచ్చింది. సితార ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై హారిక సూర్యదేవర నిర్మిస్తున్న కొత్త మూవీ షూటింగ్ సోమవారం మొదలైంది. ఈ విషయాన్ని తెలియజేస్తూ చిత్ర బృందం గ్లింప్స్‌ను పంచుకుంది. 'ఇది మనందరి కథ. అందిలాగే నా కథ' అంటూ శ్రీ విష్ణు తన కథను చెబుతున్న విధానం అలరిస్తోంది. 'మరుగేలరా.. ఓ రాఘవ' అంటూ నేపథ్యంలో త్యాగరాజ కృతి వినిపించారు.

